గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

స్థాపితము 1926 రిజిస్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

101918

సంపుటి 16 సంచిక 329 * హైదరాబాదు 16—12—1963 సోమవారం * 4 పేజీలు 7 నయాపైసలు

చైనా తనంతట తాను చెడిపోదు

జాతి సర్వసన్నద్ధం కావాలని నెహ్రూ ఉద్బోధ

ఆగ్రా, డిసెం 15

చైనాను ఎదుర్కొనడానికి ఇండియా సర్వసన్నద్ధంకావలసి ఉంటుందని ప్రధాన మంత్రి నెహ్రూ నేడిక్కడ బహిరంగ సభలో అన్నారు. "చైనా శక్తిమంతమైన పెద్దదేశం. మనం సర్వసన్నద్ధమై ఎదుర్కోవాలి. చైనా తనంతటతాను వెళ్ళిపోదనీ, వెళ్ళిపోయేటట్టు చేయాలనీ, అదీ స్పష్టమైనదనీ" ఆయన అన్నారు.

కాశ్మీర్ వివాదం సత్వరమే పరిష్కారం కావాలి

ఉపాధ్యాయుల సమస్యల పట్ల తెలంగాణా ప్రాంతీయ కమిటీ సానుభూతి

హైదరాబాద్, డిసెం 15

మనదేశంలో ప్రజాస్వామ్య సోషలిజం స్థాపించాలంటే అందరికీ సమానావకాశాలు ఉండాలనియు, అన్ని వృత్తులలో ఇతోధిక జాతీయ ప్రాధాన్యముగల ఉపాధ్యాయ వృత్తికి అర్హులయినవారిని ఆకర్షించక పోవుటకు కారణం విద్యాశాఖలో చేరిన ఉపాధ్యాయులకు యితర శాఖలలో ఉన్న ప్రమోషను అవకాశాలు లేకపోవడమే అని నిన్నటిసాయంత్రము స్టేట్ టీచర్స్ యూనియన్‌కు అనుబంధమైన "ఫ్యూచర్ టీచర్స్ యూనియన్"కు ప్రారంభోత్సవం చేస్తూ తెలంగాణ ప్రాంతీయ సంఘాధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచారి విమర్శించారు.

హిమాయతనగర్ స్టేట్ టీచర్సు యూనియన్ కార్యాలయములో జరిగిన యస్. టి. యు. ప్రారంభోత్సవ సభకు శాసన మండలి, ఉస్మానియా విశ్వవిద్యాలయపు సెనెట్ సభ్యులు శ్రీ వి. పి. రాఘవాచారి అధ్యక్షత వహించారు.

ఎల్. డి. సి. కన్న ఉపాధ్యాయుని ప్రతిపత్తి తక్కువ

రాష్ట్రంలో సెక్రెటేరియట్ జరుగుచున్న రెడ్ టేప్, పాత ఐ. ఎ. యస్. పద్ధతులను శ్రీ హయగ్రీవాచారి నిరసిస్తూ రాష్ట్ర ప్రగతికి యివి దోహదకరంగా లేవన్నారు.

ఇతరశాఖలలో ఎల్. డి. సి. లకు ప్రమోషన్‌లు లభించే అవకాశాలుంటే ఎక్కువ అర్హతలు గల ఉపాధ్యాయుడు వృత్తిలో చేరినప్పటినుండి నిరాశా వాతావరణంలో జీవితము గడుపవలసి వచ్చుచున్నదనియు, యీ పరిస్థితులే కొనసాగితే యికముందు ఉపాధ్యాయ వృత్తిలోనికి యోగ్యత గలవారు రావడం అరుదు కాగలదని హెచ్చరించారు.

సర్వీసులోనున్న ఉపాధ్యాయులకు రెఫ్రెషింగు అవకాశాలు కలిగించకుండా పబ్లికుసర్వీసు కమీషన్ కొత్తవారిని బి. యెడ్ శిక్షణకు అభ్యర్థులుగ ఎన్నుకోడం అర్థరహితమయిన దని వ్యాఖ్యానించారు.

ఉపాధ్యాయుల ప్రతిపత్తిని అభివృద్ధిచేయుటకు, వారి సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రాంతీయ కమిటీ సంపూర్ణకృషి చేయగలదని హామీయిస్తూ, సమాజంలో ఉపాధ్యాయ గౌరవంకోలుపోతే అది దేశానికే ఉపద్రవముగా పరిణమించ గలదని శ్రీ హయగ్రీవాచారి హెచ్చరించారు. స్టేట్ టీచర్సుయూనియన్ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు ఉన్నతస్థాయిని తెచ్చుటకు చేసిన కృషిని నాయకత్వాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు.

ప్రాంతీయ కమిటీకి సంబంధించిన విద్యా ఉపసంఘం అధ్యక్షులు, ఎం. ఎల్. ఎ. శ్రీ టి. రంగారెడ్డి తమ ప్రసంగంలో ఉపాధ్యాయులకు సమాజములో తొట్టిటి స్థానం లభించాలని కోరుతూ ఉపాధ్యాయుల స్థితిగతుల అభివృద్ధివట్ల ప్రాంతీయ కమిటీ చేసిన కృషిని వివరించారు.

ఉపాధ్యాయుల శ్రేయస్సే విద్యార్థుల శ్రేయస్సు

శ్రీ వి. పి. రాఘవాచారి తమ ప్రసంగములో భారత దేశములో ప్రప్రథమంగా యీ రాష్ట్రములో భవిష్యదుపాధ్యాయ సంఘం ఏర్పాటు చేయబడినదనియు, ఉపాధ్యాయుల శ్రేయస్సే విద్యార్థుల శ్రేయస్సుగా పరిగణింప బడిన నాడు భారత దేశానికి ఉజ్వలభవిష్యత్తు ఉండగలదని ఆశించారు.

ప్రభుత్వ ట్రెయినింగ్ కళాశాలలో ఉపన్యాసకులు శ్రీ వామన్ రావు అంజుట్టి, ఎఫ్. టి. యు. అధ్యక్షులు శ్రీ ఎం. వి. లక్ష్మీనరసింహారావు, కార్యదర్శి శ్రీ చంద్రమౌళీశ్వర రావు, శ్రీ వెంకటేశ్వర రావు, బషీర్‌బాగ్ ట్రెయినింగ్ కాలేజి సెక్రటరు అధ్యక్షులు శ్రీ బి. రామనాథం తమ ప్రసంగాలలో సుమారు 5 నెలలనుండి ఆర్థికదుస్థితికి గురియగుచున్న బి. ఎడ్. విద్యార్థుల కడగండ్లను వివరిస్తూ పబ్లికుసర్వీసు కమీషను అభ్యర్థులకివ్వబడినట్లుగ, నెలకు 90 రూ. స్టయిపెండ్ రాష్ట్రములోని బి. యెడ్ విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వం మంజూరు చేయాలని అర్థించారు.

స్టేట్ టీచర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. యోగీంద్ర, ఎఫ్. టి. యు. ఉపాధ్యక్షురాలు శ్రీమతి సూర్యకాంతమ్మ కృతజ్ఞతా మందనము లర్పించారు.

ఎయిడ్ పాఠశాలల గిల్డు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నారాయణ మూర్తి కూడ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది. (ప్రె. వి.)

నల్లగొండ "టాకా" అధ్యక్షునిపై దౌర్జన్యం

నల్లగొండ, డిసెం 15

పెనుగోడు గ్రామములో కమ్యూనిస్టుల దౌర్జన్యానికి గురై గాయపడిన వారి సంఖ్య 24 కు పెరిగినట్లు తెలుస్తున్నది. శాంతి భద్రతలు కాపాడేందుకై ఈ గ్రామానికి తరలించబడిన ప్రత్యేక పోలీసులు 18 మందిని స్వాధీనంలోకి తీసుకున్నారని అంటున్నారు.

నల్లగొండ "టాకా" అధ్యక్షుడు శ్రీ చకిలం శ్రీనివాసరావు ఈ నెల 4 వ తేదీన ఉదయం పెనుగోడు గ్రామకరణం శ్రీ కిషన్ రావు ఇంట్లోముఖం కడుక్కొనుచుండగా, కస్తాల్, పెనుగోడు గ్రామాలకు చెందిన సుమారు 150 మంది కమ్యూనిస్టులు అకస్మాత్తుగా దాడిచేశారనీ శ్రీ కిషన్ రావు అడ్డురాగా ఆయనను కూడ చితకకొట్టారని తెలుస్తున్నది. ఈ సందర్భంలో శ్రీ శ్రీనివాసరావుకు తీవ్రమయిన గాయాలు తగిలినవి.

రొట్టెల తయారీ యంత్రాలు

న్యూఢిల్లీ, డిసెం 15

గంటకు పది, పదిహేను వేల చపాతీల తయారు చేయగల యంత్రాల అమెరికానుండి దిగుమతి చేసుకోడానికి పంజాబ్ ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఈ యంత్రాల వాడకం వల్ల స్త్రీలు రొట్టెల తయారికై వినియోగించే సమయాన్ని అంతకన్నా ఉపయోగకరమైన కోళ్ళ పెంపకంలాంటి ఉపవృత్తులకు వినియోగించవచ్చును.

గోవా ప్రతిపత్తి పట్ల నెహ్రూ వైఖరిపై నాథ్ పాయ్ విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 15

గోవా ప్రతిపత్తి సమస్యపై నెహ్రూ వైఖరి గోవా ప్రజల అభీష్టాలకుభంగం కలిగించాలన్న ఉద్దేశ్యం గలవారిని ఉద్రిక్తపర్చి మరింత మొండిగా మారుస్తుందని ప్రజా సోషలిస్టుపార్టీ నాయకుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ నాథ్ పాయ్ నేడిక్కడ అన్నారు.

గోవాలో పర్యటించి తిరిగి వచ్చిన శ్రీ నాథ్ పాయ్ నెహ్రూ ప్రకటనను ప్రస్తావిస్తూ ప్రధాని తన వైఖరిని పునః పరిశీలించుకోగలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

అయూబ్-సిరిమావో సంయుక్త ప్రకటన

పాకిస్తాన్ పర్యటనకు సింహళ ప్రధాని సమ్మతి

కొలంబో, డిసెంబర్ 15

కాశ్మీర్ సమస్యపై భారత-పాకిస్తాన్ దేశాల మధ్యగల వివాదాన్ని, ఆ ఉపఖండం మరియు ఆ ప్రాంతంలో శాంతి దృష్ట్యా, ఐక్యరాజ్యసమితి తీర్మానానికి అనుగుణ్యముగా లేదా యితర శాంతియుత విధానాల ద్వారా సత్వరమే పరిష్కరించుకోవడం అవసరమని పాకిస్తాన్ మరియు సింహళం దేశాలు అంగీకరించాయి.

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ సింహళంలో ఏడురోజుల అధికార పర్యటన పరిసమాప్తం చేసిన సందర్భంలో విడుదలయిన సంయుక్త ప్రకటనలో ఈ విషయం పేర్కొనబడినది.

అలీన దేశాల సమావేశం మరొకటి జరపాలన్న శ్రీమతి బండారునాయకే ప్రతిపాదనను పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ "గుర్తించగా" బాండుంగ్ సమావేశం మాదిరి ఆసియా-ఆఫ్రికా రాజ్యాల సమావేశం "ప్రయోజనకారి" కాగలదని సింహళ ప్రధాన మంత్రి అంగీకరించినట్లు ఆ ప్రకటన తెలుపుతున్నది.

సింహళంలోని పాక్ వారసత్వ ప్రజలు

సింహళంలో నివసిస్తున్న పాకిస్తాన్ వారసత్వం గల వ్యక్తుల పరిస్థితిని ఉభయ నాయకులు చర్చించారు. తమ ఉభయదేశాల పరస్పర ప్రయోజనాల దృష్ట్యా, తమ మధ్య నెలకొన్న సన్నిహిత మైత్రి సంబంధాల దృష్ట్యా, ఆ సమస్యపై సత్వర పరిష్కారం సాధించబడగలదన్న విశ్వాసాన్ని వారు అభివ్యక్తపర్చారు.

సిరిమావో పాక్ పర్యటన

పాకిస్తాన్ సందర్శించవలసిందిగా ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఇచ్చిన ఆహ్వానాన్ని ప్రధాన మంత్రి శ్రీమతి బండారు నాయకే అంగీకరించారు. పర్యటన తేదీ తర్వాత నిర్ణయించబడుతుంది.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అవలంబిస్తున్న వర్ణ వివక్షతను ఖండిస్తూ ప్రధానమంత్రి సిరిమావో, అధ్యక్షుడు అయూబ్ ఖండించారు.

ప్రాథమిక మానవ హక్కులకు, ఐక్యరాజ్యసమితి చార్టర్‌కు అట్టి విధానం తీవ్ర భంగకరమయినదిగా తాము భావిస్తున్నామని పేర్కొన్నారు.

అంతర్జాతీయ వివాదాలన్నింటినీ శీఘ్రంగా మరియు శాంతియుత పద్ధతులద్వారా పరిష్కరించుకోవాలన్న విశ్వాసాన్ని వెయ్యి పదాలతోకూడుకున్న ఈ సంయుక్త ప్రకటనలోవ్యక్తపర్చారు.

ఆసియా-ఆఫ్రికా దేశాల సమైక్య సాధన

పొరుగుదేశాలమధ్య సామరస్యాన్ని మైత్రి సంబంధాలను పెంపొందించుకొనే దృష్ట్యానూ, ప్రపంచ శాంతిరం వ్యక్తపర్చారు.

ప్రయోజనం దృష్ట్యానూ ఆసియా ఆఫ్రికా దేశాల సమైక్యతను సువటిష్టం చేయడానికిగాను సముచితమయినవిధానంద్వారా ఆ ప్రాంతములోని దేశాల మధ్యగల వివాదాలను పరిష్కరించుకోవాలని ఉభయ నాయకులు అంగీకరించారు.

ఈ సందర్భములో కాశ్మీర్ సమస్యపై ఇండియా, పాకిస్తాన్ మధ్యగల వివాదంపట్ల ఉభయనాయకులు చిరాలోచనం దృష్ట్యానూ ఆసియా ఆఫ్రికా దేశాల సమైక్యతను సువటిష్టం చేయడానికిగాను సముచితమయినవిధానంద్వారా ఆ ప్రాంతములోని దేశాల మధ్యగల వివాదాలను పరిష్కరించుకోవాలని ఉభయ నాయకులు అంగీకరించారు.

ఈ సందర్భములో కాశ్మీర్ సమస్యపై ఇండియా, పాకిస్తాన్ మధ్యగల వివాదంపట్ల ఉభయనాయకులు చిరాలోచనం వ్యక్తపర్చారు.

కేంద్ర మంత్రివర్గంలో మరికొన్ని మార్పులు

జనవరిలో సంభవం, శ్రీ డి. సంజీవయ్యకు స్థానం

న్యూఢిల్లీ, డిసెం 15

భువనేశ్వర్ కాంగ్రెసు సమావేశం పూర్తి కావటంతో కేంద్రమంత్రివర్గంలో మార్పులు రావచ్చునని తెలుస్తున్నది.

ప్రస్తుతం అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులుగాఉన్న శ్రీ దామోదరం సంజీవయ్యకు మంత్రివర్గంలో చేరేందుకు అప్పుడయితే అవకాశంఉంటుంది గనుక కేంద్రమంత్రివర్గంలోమార్పులు వచ్చేనెలలోసంభవమని భావిస్తున్నారు.

ఆర్థిక వ్యవహారాలతో సంబంధము ఉన్న మంత్రివర్గాలలో ఇటీవల కొన్ని మార్పులు జరిగినా వీటి నిర్వహణ విధానం ఏమంత సంతృప్తికరంగాలేదని తెలుస్తున్నది. ఈ విషయాన్నిదృష్టిలో ఉంచుకొని ముందు తీసుకొనివలసిన మార్పులపై ప్రధాని సూచనను పురస్కరించుకొని మంత్రిమండలి కార్యదర్శి పరిశీలన జరుపుతున్నట్లు కూడా తెలుస్తున్నది.

అచనపుశిస్తురద్దు: బంజరుభూముల పంపిణీ

రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ "సత్యాగ్రహం"

హైదరాబాదు, డిసెం 15

అదనపు భూమిశిస్తు చట్టాన్ని రద్దు చేయాలనీ, భూములులేని వ్యవసాయ దారులకు బంజరు భూములు పంపిణీ చేయాలనీ కోరుతూ కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రంలోని తదితర రాజకీయపార్టీల కిపాస్, కార్మిక సంస్థల సహకారంతో త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా "సత్యాగ్రహ" ఉద్యమాన్ని ప్రారంభించనున్నది.

బంజరు భూముల పంపిణీ చేయకపోవడానికిగల నిజమయిన కారణాన్ని ఆయన వివరిస్తూ భూములులేని కర్షకులు అప్పుడు స్వతంత్ర జీవితాన్ని కొనసాగిస్తారనీ, భూస్వాములకు అణగి మణగి ఉండరని భావిస్తూ అట్టి భూస్వాముల ప్రయోజనాలనురక్షించడానికి ప్రస్తుత ప్రభుత్వం పూనుకున్నదని విమర్శించారు.

దాదాపు ఏడు లక్షల 5 వేల ఎకరాల బంజరుభూమి మాత్రమే ఇంకా పంపిణీకావలసిఉందనీ అసెంబ్లీలోచేయబడిన ప్రభుత్వ ప్రకటన సరియైనది కాదంటూ పంపిణీ చేయవలసిన బంజరు భూములు పది లక్షలఎకరాలకు పైగా ఉన్నాయనీ ఆయన అన్నారు.

ధనవంతులయిన భూస్వాముల అధీనములో పెద్ద మొత్తం సారవంతమైన భూమి ఉందనీ దాన్ని ప్రభుత్వము పంపిణీ చేయదలుచుకోలేదనీ ఆయన అన్నారు.

నిన్న సరిహద్దుపై చైనీయుల తిష్టపురస్కరించుకొని భరించలేని విధంగా భారమయిన పన్నులు ప్రజలపై ప్రభుత్వముపిధించడం నేమ అంగీకరించను.

భూములు లేని వ్యవసాయ దారులకు బంజరుభూములు పంపిణీని నిలుపుదల చేయడానికి ప్రభుత్వానికి అత్యవసర పరిస్థితి మళ్ళీ ఆసరాగా తయారయిందని ఆయన అన్నారు.

బంజరు భూముల పంపిణీ చేయకపోవడానికిగల నిజమయిన కారణాన్ని ఆయన వివరిస్తూ భూములులేని కర్షకులు అప్పుడు స్వతంత్ర జీవితాన్ని కొనసాగిస్తారనీ, భూస్వాములకు అణగి మణగి ఉండరని భావిస్తూ అట్టి భూస్వాముల ప్రయోజనాలనురక్షించడానికి ప్రస్తుత ప్రభుత్వం పూనుకున్నదని విమర్శించారు.

దాదాపు ఏడు లక్షల 5 వేల ఎకరాల బంజరుభూమి మాత్రమే ఇంకా పంపిణీకావలసిఉందనీ అసెంబ్లీలోచేయబడిన ప్రభుత్వ ప్రకటన సరియైనది కాదంటూ పంపిణీ చేయవలసిన బంజరు భూములు పది లక్షలఎకరాలకు పైగా ఉన్నాయనీ ఆయన అన్నారు.

ధనవంతులయిన భూస్వాముల అధీనములో పెద్ద మొత్తం సారవంతమైన భూమి ఉందనీ దాన్ని ప్రభుత్వము పంపిణీ చేయదలుచుకోలేదనీ ఆయన అన్నారు.

కుష్ఠురోగ చికిత్సా కేంద్రం శంకుస్థాపన

జపాన్ - భారతదేశాల సహకారానికి చిహ్నమని నెహ్రూ అభిభాషణ

ఆగ్రా, డిసెం 15

నాలుగు మిలియన్‌ల రూపాయల వ్యయంతో నెలకొల్పబడనున్న కుష్ఠురోగ చికిత్సా కేంద్రానికి నేడిక్కడ ప్రధాని శ్రీ నెహ్రూ శంకుస్థాపన చేస్తూ జపాన్-భారత దేశాల సహకారానికి ఇదిచిహ్నమని అభిభాషించారు.

భారత ప్రభుత్వం మరియు జపాన్ కుష్ఠురోగ నివారణ మిషన్ మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం తాజ్‌మహల్ వద్ద ఈకేంద్రం నెలకొల్పబడుతున్నది.

జపాన్-భారతదేశం మధ్య సహకారం దినదినాభివృద్ధిచెందుతున్నదనీ, ఈరెండు దేశాలమైత్రి అత్యంత సన్నిహితమవుతున్నదనీ నెహ్రూ అన్నారు.

భారతదేశంలో కుష్ఠురోగ చికిత్సా కేంద్రం నెలకొల్పుతున్నందుకు ప్రధాని జపాన్ ప్రభుత్వానికి, ప్రజలకు కృతజ్ఞతలు తెల్పారు.

కుష్ఠురోగ చికిత్సకు కావలసిన అధునాతన పరికరాలను జపాన్ సమకూరుస్తుంది. నయంకాబడ్డ రోగులకు పునరావాస కల్పన సమకూరుస్తుంది. శిక్షణమరియు పరిశోధనకు సౌకర్యాలు కూడా అందజేస్తుంది.

సిలోన్‌లోని పాకిస్తాన్ వారసత్వంకల ప్రజ

తమదేశంస్వీకరించగలదని అయూబ్‌ఖాన్ వెల్లడి

కొలంబో, డిసెం 15

సిలోన్‌లోగల ఏ దేశానికి చెందని ప్రజల సమస్యను త్వరితంగా పరిష్కరించాల్సిన ఆవశ్యకత కలదన్న సిలోన్ ప్రధాని శ్రీమతి బండారు నాయకే అభిప్రాయంతో అయూబ్ ఖాన్ అంగీకరించారు.

సిలోన్‌లో పాకిస్తాన్ వారసత్వం కల ప్రజలు నాలుగు వేలమంది ఉన్నారనీ కొందరు, 35 వేల మంది ఉన్నారనీ కొందరు తెలుపుతున్నారు. వీరిని తమ దేశం స్వీకరించ గలదని ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ తెలిపారు. సిలోన్‌లో భారతీయ వారసత్వంగల పౌరులు 8 లక్షలకు పైగాఉన్నారు.

అయితే తమఆస్తుల్ని తీసుకవెళ్ళడానికి అనుమతిస్తే క్రమబద్ధమయిన విధంగా సింహళంలోని పాకిస్తాన్ వారసత్వంగల ప్రజల్ని స్వీకరిస్తామని అయూబ్‌ఖాన్ అన్నారు.

ఈ సమస్య ఒకటి రెండు నెలలలో పరిష్కరించబడగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు.

ఎంతమంది వున్నారన్న విషయం ప్రస్తుతకిరాదనీ, దానిలో ఇమిడివున్న మూలసూత్రం ప్రధానమని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో తర్వాత విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

తాత్వికుడు స్వర్గీయ గోపీచంద్‌కు సాహితీవేత్తల జోహార్లు

(గోలకొండ పత్రిక విలేఖరి)

హైదరాబాద్, డిసెం 15

కవి, తాత్వికుడు, వేదనాజీవి నవలా కారుడు, మేధావి స్వర్గీయ త్రిపురనేనిగోపీచంద్‌కు నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన సంస్మరణ సమావేశంలో పలువురు సాహితీ వేత్తలు జోహార్లు అర్పించారు.

ఈ సందర్భంలో ప్రచురించిన గోపీచంద్ "స్మారక సంచిక"ను శ్రీ కాపీ ధర్మారావు ఆవిష్కరించారు. సంస్మరణ కార్యక్రమ సంఘం అధ్యక్షులు మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు స్వాగతం చెపుతూ గోపీచంద్ పేరిట విశ్వ విద్యాలయంలో ఒక స్కాలర్‌షిప్పును యేర్పాటు చేయడం సముచితమని ప్రస్తావించారు. ప్రధానకార్యదర్శి శ్రీ ఆవుల సాంబశివరావు నివేదిక సమర్పించారు.

శ్రీమతి నాయని కృష్ణకుమారి మాట్లాడుతూ సంఘంతో రాజీపడడం గోపీచంద్‌కు బాగా తెలుసనీ, ఆయన రచనలలో ఆ భావన ద్యోతకమవుతుందని అన్నారు.

గోపీచంద్ రచనలలోని గ్రామీణ జీవిత చిత్రణను పేర్కొంటూ ఆయన రచన ప్రతిభే ప్రయోజనాసహితమైనదనీ తాత్విక చింతన ఏదో తహతహ దృగ్గోచరమవుతుందని డా॥ బి. రామరాజు అన్నారు.

డా॥ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ గోపీచంద్‌లో కవితా లక్షణాలున్నాయనీ అయితే కవిత్వం వ్రాయడము తమలాంటి వారికి విడిచి పెట్టాడనీ అయినప్పటికీ ఆయన కవేననీ అన్నారు.

శ్రీ వేలూరి సహజానంద ప్రసంగిస్తూ ఆచ్ఛమయిన తెలుగుదనం గోపీచంద్ రచనలలో తొడికిసలాడుతుందనీ, సోదాహరణగా పేర్కొన్నారు.

సభ అధ్యక్షుడు శ్రీ గోపాలరావు ఎల్లోలే గోపీచంద్‌తో తమకుగల పరిచయాన్ని ప్రస్తావిస్తూ ఆయన గొప్ప విమర్శకుడనీ, సాహిత్యంలో సుస్థిర స్థానం పొందాడనీ అన్నారు.

శ్రీ దేవులపల్లి రామానుజరావు వందనసమర్పణ చేశారు. ఈసంస్మరణ సమావేశానికి సాహితీ బంధువులు అశేషంగా విచ్చేశారు.

పాక్‌పై ఇండియా బలప్రయోగం చేసిందట

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నిందారోపణ

కొలంబో, డిసెం 15

బెల్‌గ్రేడు సమావేశం మాదిరి అలీన రాజ్యాల ద్వితీయ సమావేశానికి బదులు రెండవ బాండుంగ్ సమావేశం ఆవశ్యకతను నిరూపించుకోవడానికి ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ మరియు ఆయన విదేశాంగ మంత్రి భుట్టో నేడిక్కడ యిబ్బంది పడినారు.

వర్తమాన దేశాల సమావేశం జరిగితే అది అలీన రాజ్యాల సమావేశం కన్న విస్తృత ప్రాతిపదికపై జరగాలన్న తన అభిప్రాయంతో సింహళ ప్రధాన మంత్రి డి అంగీకరించినదని తాను చెప్పితే తన ధోరణి సరియైనదేనని తెలుస్తుందనీ అయూబ్ విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

భారత-సింహళం దేశాల మధ్య కొంత ఉద్రిక్తత ఉందని అయూబ్ ఆరోపించాడు.

అలీన రాజ్యాల సమావేశం సాధించి చింది ఏమీలేదని అయూబ్ అన్నాడు.

"పాకిస్తాన్‌పై ఇండియా దాడి చేస్తుందని మీరుమరస్పూర్తిగా విశ్వసిస్తున్నారా" అని ఒక విలేఖరి ప్రశ్నించగా ఇండియా చేస్తున్న పనిలో తనకు నమ్మకముందనీ, గతంలో ఎప్పుడైనా పొరుగు దేశాలతో ఇండియాకుసమస్య వచ్చినప్పుడు దాన్ని బలప్రయోగము ద్వారాపరిష్కరించుకుందనీ అయూబ్ ఆరోపించాడు.

తన దేశంలో అనంతమైన సైనిక శక్తిని ఇండియా పెంపొందించుకుంటే గతంలో ఏ విధంగా ప్రవర్తించిందో అలాచేయవచ్చుననీ, పొరుగుదేశాలతో ఎట్టి సమస్యను ఇండియాపరిష్కరించుకోలేదని అన్నాడు.

నిష్కారణంగా అర్థము లేకుండా ఇండియా పాకిస్తాన్ మీద బలప్రయోగము చేసింది. యిది మళ్ళా సంభవం కావచ్చు" అని అయూబ్ అన్నాడు.

సూర్యాపేట మెడికల్ ఆఫీసర్ అమానుష ప్రవర్తన!

తగుచర్యకై ఆరోగ్యశాఖ మంత్రికి స్టేట్ టీచర్స్ యూనియన్ శాఖ విజ్ఞప్తి

నల్లగొండ, డిసెంబరు 15

సూర్యాపేట జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రమాదమునకు గురియై అపస్మారక స్థితిలో స్థానిక మెడికల్ ఆఫీసర్ వద్దకు తక్షణచికిత్సకై తీసికొని రాబడగా, ఆఉద్యోగి చికిత్స పట్ల అశ్రద్ధ చేయడమే కాకుండా ఉపాధ్యాయులను దుర్భాషణలాడి అమానుషంగా ప్రవర్తించిన సంఘటనను గర్హిస్తూ ఆ ఉద్యోగిపై తగుచర్యకై రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి, విద్యాశాఖా మంత్రి, ముఖ్యమంత్రికి సూర్యాపేట రాష్ట్రోపాధ్యాయ సంఘ శాఖ విజ్ఞప్తి చేసినది.

మెడికల్ ఆఫీసర్ యిదివరలోకూడ యిట్లే ప్రవర్తించిన సంఘటనలనుదృష్టియందుంచుకొని సూర్యాపేటలోడిసెంబరు 20 వ తేదీన ప్రత్యేక నిరసన సభ యేర్పాటు చేయబడినది.

సంఘటన వివరాలు

డిసెంబరు 4 న జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల విద్యార్థి శ్రీ పి. వెంకటేశ్వర్లు ఆటలాడుచూ తీవ్రగాయాలతో అపస్మారక స్థితిలో సివిల్ ఆసుపత్రికి యిరువురు ఉపాధ్యాయులు, బంట్రోతులచే తీసికొనబడిరాగా ఆసుపత్రిలో ఆ సమయానికి వైద్యుడు లేనందున అతని గృహానికి పిల్లవాడిని తీసుకవెళ్లారు. ఆ మెడికల్ ఆఫీసర్ ఆ పిల్లవానిని తిరిగి ఆసుపత్రికి చేర్చుమని ఆదేశించాడట. ఆసుపత్రికి చేరిన వెంటనే పిల్లవాడు రక్తంతో కూడుకొనిన అన్నాన్ని కక్కడం మొదలుపెట్టాడు. విద్యార్థి పరిస్థితి విషమించుచున్నటుల భావించి ఒక ఉపాధ్యాయుడు మళ్ళీ మెడికల్ ఆఫీసర్ యింటికి పోగా ఎందుకు అరుస్తున్నావని ప్రశ్నించాడట.

ఇటీవద్ద తనను చూడవలసిన పని లేదనియు, కాంపౌండర్ తనవద్దకు వస్తేనే తాను చికిత్సకు పూనుకుంటానని గర్జించినట్లు తెలుస్తున్నది. అప్పటికే 40 నిమిషాల ఆలస్యమైంది. ఉపాధ్యాయుడు చికిత్సకై తిరిగి ప్రాధేయపడగా ఆ ఉద్యోగి "నీవు ఇంకా ఇచట నిలిస్తే మెడపట్టుకొని గెంటివేసి పోలీసుల కప్పగిస్తా"నని తీవ్రంగా గర్జించినట్లు తెలుస్తున్నది.

బాలుని చికిత్సపట్ల ఆతురత చూపుటకుబదులు హుటాహుటి ఆ మెడికల్ ఆఫీసర్ పోలీసు స్టేషనుకుపోయి ఫిర్యాదు చేయగా, పోలీసు సబ్‌ఇన్స్పెక్టర్ విచారించి ఆ మెడికల్ ఆఫీసర్ చేసిన ఆరోపణ నిరాధారమని నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

బహిరంగ సభలో అఫీసర్ ప్రవర్తనపట్ల నిరసన

డిసెంబరు 6న స్థానికోపాధ్యాయులు, అడ్వొకేటులు, వ్యాపారస్తులు, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక సాయకులు బహిరంగసభ జరిపి మెడికల్ ఆఫీసరు ప్రవర్తన శాస్త్రవిహితమైనదనీ అమానుషమైనదిగా నిరసింపబడినది. రాష్ట్రపతికాగు కు ఫిర్యాదు చేయుటకుపక్షగ్రీవంగానిర్ణయింపబడినది

బొంబాయి నూలు కార్మికులసమ్మెవిరమణ

బొంబాయి, డిసెం 15

బొంబాయినగరంలోని పదహారు మిల్లుల్లో పనిచేస్తున్న నూలు మిల్లు కార్మికుల మూడురోజుల సమ్మె లేపివిరమించబడునుందని కమ్యూనిస్టుపక్షానా గల బొంబాయి గిర్ని పనివాళ్ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. జి. పాట్కర్ నేడిక్కడ ప్రకటించారు.

అయితే, డిసెంబరు 21 వ తేదీన బోనస్‌లుఇస్తే కార్మికులు తిరస్కరించగలరని ఆయన ఇక్కడి ఒక బహిరంగ సభలో చెప్పారు.

కరీంగంజ్ సరిహద్దుపై కాల్పుల విరమణ

షిల్లాంగ్, డిసెంబర్ 15

అస్సాం - తూర్పు పాకిస్తాన్ సరిహద్దు పొడవునా దాదాపు వారం రోజులుగా తూర్పుపాకిస్తాన్, భారత సెక్యూరిటీ దళాల మధ్య కొనసాగుతున్న కాల్పులు నేటి ఉదయం ఎనిమిది గంటల నుండి విరమించబడినవి.

విద్యావేదిక :

1963 లో ప్రధానోపాధ్యాయుడు

'కృష్ణ శ్రీ'

ప్రధానోపాధ్యాయుడనే ఉద్యోగి కుండ వలసిన గుణగణాల విధుల జాబితాయే పాఠశాలా నిర్వహణము పుస్తకములోనైన దొరక వచ్చును. ఇంగ్లీషు భాషలో "హెడ్మాస్టరు" తెలుగు భాషలో "ప్రధానోపాధ్యాయుడుగా" ఎట్లు తర్జుమ చేయబడిందో అను గ్రాహ్యము, సరిగతర్జుమా చేస్తే ఉపాధ్యాయాధిపతి అని ఉండాలి అయితే ఆయన అధిపత్యం నామ మాత్రానినే విద్యాశాఖాధికారులు నిత్యం ప్రధానోపాధ్యాయులకు ఆదేశ పరంపర అంధచేస్తూంటే ఆ సర్క్యులర్లపై సహాయోపాధ్యాయులు సంతకము మాత్రం చేసి అంతటితో అంతిమ చర్య తీసికొనబడినట్లుగా పరిగణించ బడుతూంటుంది. అమలు పరుచుటలో అలక్ష్యం చూపిన ఒక ఉపాధ్యాయుని పై ప్రధానోపాధ్యాయుడు క్రమ శిక్షణా చర్య తీసుకొనుటకు పక్రమించిన ఆ ఉపాధ్యాయుడు తన వైఖరికి సుముఖులుగా కొంతమందితోటి ఉపాధ్యాయులను త్రిప్పుకొనుటకు ప్రయిత్నిస్తూ తన వ్యక్తి లోపాలను స్టాఫ్ సమస్యలగతయారు చేస్తాడు. అసలు పాఠశాలలలో గ్రూపిజం, రాజకీయాలు ప్రవేశపెట్టేది తరగతిగదిలో పాఠాలు సక్రమంగా చెప్పలేనింతుళ్ళే తమపై పిల్లల ఆగ్రహాన్ని మళ్ళింప చేయడానికి వారికి వార్షిక పరీక్షలలో గ్యారంటిగా ప్యాసుచేస్తామని వాగ్దానం చేసేది కూడ యీ వర్గమే అందుచే సహజంగా తల్లిదండ్రుల ప్రాపకం కూడ వీరు సునాయాసంగా పొందగలుగుతారు. వీరిని యింకోచోటికి విద్యాశాఖాధికారులు మార్చినా వెంటనే ప్రజాంధోళన బయలు దేరుతుంది. అసమర్థులు, అవినీతిపరులు క్రమశిక్షణ ఆదర్శరహితులైన ఉపాధ్యాయులు స్వల్ప సంఖ్యలో ఉన్నను ఎంతప్రతిభావంతుడైనా ప్రధానోపాధ్యాయునికి యిది దైనందిన సమస్యగా ప్రత్యక్షమవుతుంది. పరిస్థితులు అదుపులో పెటలేకపోయిన ప్రధానోపాధ్యాయునికి "టాక్టు" లోపించిందని విద్యాశాఖ ఆఖరున ఆరోపిస్తుంది.

ఆధునిక నిర్వచనం

పాఠశాల తెరుచుటకు చాలా ముందుగానే వచ్చి పాఠశాల ముగిసిన తరవాత కనీసం ఒక గంట వరకైనా ఆ రోజు ఉత్పన్నమయిన సమస్యలను సమీక్షచేసి అక్కౌంటు పనిని పూర్తి చేయడం, ఒక చేతిలో బెత్తమును మరియొక్క చేతిలో ఎర్రసిరా కలమును చెంత నోటీసు పుస్తకమును ఉంచుకొని, సమయాసమయములతో సంబంధములేని తల్లిదండ్రులను కలువడానికి పెట్రోలు బంకువలె సిద్ధంగా ఉండడం, పాఠశాలావరణములో బయట స్వేచ్ఛా క్రీడలందు లగ్నమైన విద్యార్థులకెట్టి ఆకస్మిక సంభవము జరుగకుండ యేర్పాట్లు కావించడం, ఉపాధ్యాయ సిబ్బంది గైరు హాజరుల పురస్కరించుకొని సర్క్యులర్ మేనేజరు నైపుణ్యంతో తరగతుల టైం టేబిళ్ళను మార్చడం, గుమాస్తా ఉన్నా లేకపోయినా అంతులేని దైనిక అధికార ఉత్తర ప్రత్యుత్తరములపట్ల పోస్టుమాస్టరు భారాన్ని వహించడం విద్యార్థుల ఉపాధ్యాయుల తల్లిదండ్రుల ఫిర్యాదులను మేజిస్ట్రేట్ దశతో పరిష్కరించడమేకాకుండ "డిప్లొమాట్" గా వ్యవహరించడము, మధ్యాహ్నభోజనంవంటి కార్యక్రమాల నిర్వహణలో హోటలుయజమానిని మించిన ప్రజ్ఞను ప్రదర్శించడం, వివిధ విరాళాల సేకరణ, సీట్లు బెండాలు అమ్మకంలో ఉత్తమ విక్రయదారు ప్రతిభను చూపడం, బోధనా సామగ్రి అర్హులైన ఉపాధ్యాయ సిబ్బంది, బోధనా సౌకర్యములు లేకుండగనే ఉత్తమఫలితాలు సాధింపగలిగేగారడి శక్తి కలిగి యుండడం ఆధునిక ప్రధానలక్షణాలై యుండాలి. ఇక ఏకోపాధ్యాయ పాఠశాలలలో ప్రధానోపాధ్యాయుడే పాఠశాల అధిపతి, ఉపాధ్యాయుడు, చపాసి మరియు కమ్యూనిటి నాయకుడు.

సెలవుల లో పనిభారం

పాఠశాలలలో విద్యార్థులకు, అసిస్టెంట్లకు యివ్వబనే "సెలవు" ప్రధానోపాధ్యాయునికిఅనువర్తింపదువిద్యాశాఖకు సంబంధించిన కార్యాలయాలు దప్పరు దాడిచేసేది యెక్కువగా యీ సెలవులలోనే. ప్రధానోపాధ్యాయుడు వెట్టిచాకిరిచేసే వ్యక్తియని పై అధికారులు భావించడమే దీనికి కారణము. పాఠశాలలకుసెలవుతెప్పుడోయనితెలిసికోకుండా, జాతీయ ప్రతిజ్ఞాదినం నిర్వహించాల్సిందని ఇటీవల అక్టోబరులో సర్క్యులర్ జారీచేయబడిందంటే అధికారులు దూరదృష్టిలోపమునకిది నిదర్శనము. అట్టి అధికారుల పాలనలో విద్యాప్రమాణాలుమాత్రము యెట్లు మెరుగవుతాయి! ఇక "సెలవు"లో స్టేషనువదలి వెళ్ళున సహాయోపాధ్యాయుల జీతాల బిల్లులను తయారుచేయడం, వారి సర్టిఫికెట్ బిల్లులు మంజూరయివస్తే మనియార్డరు ద్వారా పంపడం ప్రధానోపాధ్యాయుని పై అదనపుభారం. జీతాలబిల్లు పకారణం చేతనయినా సకాలంలో శాంక్షను కాకపోతే ఉపాధ్యాయ సిబ్బంది మొత్తం ఉగులుగుచూ "సెలవుల ప్రయాణము వలన చేతిలోఉన్న పైసలన్నీ అయిపోయి జీతము దొరుకుచుండ్రని గంపెడాశతోవస్తే మీరు సెలవుల్లో ఉండి కూడ బిల్లు జాగ్రతచేసి సకాలములో చెక్కువచ్చుటకు ఎందుకు శ్రద్ధవహించలేదు? మీరు సెలవులలో యిక్కడే వున్నారు. కాబట్టి మీకు పైసల్లవసరం లేదుకదా?"అని తీవ్రంగా విమర్శిస్తారు. "వెకేషన్"లో చేసేపనికి ప్రత్యామ్నాయంగా సెలవు రిజర్వేషన్ చేయవలసిన నైతిక బాధ్యతయైనా విద్యాశాఖలో లోపించుట శోచనీయం.

గడ్డుపని నెలలు

ఏప్రిల్, జూన్ మాసములు ప్రధానోపాధ్యాయులకు గడ్డుమాసాలు; సంవత్సర పరీక్షల ఫలితాల ప్రకటనతో ఉత్పన్నమయ్యే పరిస్థితులు ఈ రెండు నెలలలో ఎదుర్కొనవలసి వస్తుంది. పరీక్షల ప్రమోషనుకు సంబంధించినసర్క్యులర్ను విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయం సంవత్సరాంతమున జారీచేసింది. ఈ సర్క్యులర్ అమలుజరుపుటలో ఉత్పన్నమయ్యే సాధక బాధకాలు ఈ కార్యాలయానికి తెలియవు. కారణమేమంటే ఆంధ్రప్రదేశ్ నిర్మాణానంతరము ప్రతి సర్క్యులర్ మద్రాసు స్టేటునుండియో అనుకరింపబడుచున్నది. ఈ కార్యాలయపుఅధికారులలో స్వతంత్రాలోచనలు తక్కువ కనిపిస్తూన్నవి. పూర్వపు హైదరాబాదు రాష్ట్రంలో అనేక సర్క్యులర్లు స్వతంత్రగా విశేష ఆలోచనానుభవములచే తయారుచేయబడుచుండెడివి. తత్ఫలితముగా ఆ రోజులలో ఉన్నతవిద్యాప్రమాణాలుండెడివని నిస్సంశయంగా చెప్పవచ్చును. వార్షిక పరీక్షలలో ఫలితాలు 3 టర్మ్‌ల పరీక్ష లాధారముగా నిర్ణయించుమని సర్క్యులరు ఆదేశిస్తే, హైస్కూల్ ఎస్.సి. బోర్డు ఫలితాలను ప్రకటించేటప్పుడు ఏ పరిస్థితి ఏర్పడుతుందో అట్టిదే ఎదుర్కొనవలసివస్తుంది. బోర్డు అదనముగా యిచ్చే మార్కులకు "మాడరేషన్" అను పదం ఉపయోగిస్తుంది. పాఠశాలలు "గ్రేసుమార్కులు" అని వ్యవహరిస్తాయి. కాని పాఠశాలలో ఉపాధ్యాయ సమావేశం ఫలితాలకు సంబంధించిన ఏకగ్రీవంగా అంతిమ నిర్ణయంతీసికొని అందరికి అనువర్తింపజేసే స్వల్ప గ్రేసు మార్కులు యిస్తే అభ్యంతరముండరాదు. నిబంధనలలో కనీసం సడలింపునకు అవకాశముండాలి. లేకున్న ప్రధానోపాధ్యాయులకు యిట్టి సర్క్యులర్లే క్లిష్ట స్థితిని కల్పిస్తాయి. ఫెయిలు చేయబడిన తల్లిదండ్రుల సిఫారసులు, వారి పిల్లవాడు అఖండమేధా సంపద కలవాడయినను అన్యాయముగాతప్పింపబడ్డాడని ఆరోపణ "ప్రోగ్రెస్ రిపోర్టులలో డిజిట్ మార్కులు వచ్చినట్లు చూపబడినను పాఠశాలకు తమమొగం చూపించని తల్లిదండ్రులు ఫలితాలు ప్రకటింపబడిన తర్వాత స్కూలు దర్శించడం ఒకవిశేషము. తిరిగి పరీక్ష యేర్పాటుచేయుమని అర్థిస్తారు. కాని పునఃపరీక్షలు విద్యాశాఖచే నిషేధింపబడ్డవి.

ఇక జూన్ మాసంలో క్రొత్త అడ్మిషనులకయి హామ్‌లు, వేరొక ప్రక్కటి. సి. లు యితర యోగ్యతా పత్రములకయి ఒత్తిడి. అడ్మిషనులలో కొన్ని ఫారర్టి. సి. లపట్టువడి సీట్లులేవని చెప్పినా ఒక్క గంటలో ప్రధానోపాధ్యాయుడు తప్పించుకోలేని సిఫారసు ఉత్తరంతెస్తాడు. కొంత మంది నూతనముగ "అడ్మిట్" అయి మళ్ళీ మరుసటిరోజే టి.సి.కయి ప్రయత్నించడంకూడ సాధారణసంఘటనలే.

సహ ప్రణాళికా కార్యకలాపాలు

పాఠశాలలలో పాఠ్య విషయాలు సెలబస్ యే అనంతంగా ఉంటే సహ ప్రణాళికా కార్యకలాపాల భారం ఊహింపరానిది. అధికారుల సర్క్యులర్లలో ఉత్సవాలను ఉన్నతస్థాయిలో నిర్వహించాలి. కాని ప్రభుత్వపు పైసా ఖర్చుకాకూడదు. అని ప్రత్యేకముగా హెచ్చరింప బడుతూంటుంది. పిల్లలదగ్గర చందా అసలే వసూలు చేయకూడదు. చేస్తే తల్లిదండ్రుల వద్దనుండి అధికారులకు ఫిర్యాదుఅయితే ఉత్సవసందర్భంలో ప్రత్యేకంగాఆహ్వానింపబడిన తల్లి దండ్రులకు కనీసం తేనీరు, అర్థరాత్రునికి పూలదండ ఏర్పాటుతెట్లా అన్నదే ప్రధానోపాధ్యాయుని సమస్య. ఒక ఉత్సాహముగల మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాఠశాలలో కొన్ని సంవత్సరాల క్రితం భారీయెత్తున కవి సమ్మేళనం యేర్పాటు చేసి ప్రసిద్ధిచెందిన కవులను దూరముకుండి ప్రత్యేకముగా ఆహ్వానింపగ సహజముగ యెక్కువ వ్యయము చేయవలసి వచ్చుటవలన, పాఠశాలకు సంబంధించిన సొమ్ములో కృత్రిమ రసీదులో కొంతవ్యయము చేసినందుకు డిపార్టుమెంటు ఆస్వల్ప మొత్తం పరిధానోపాధ్యాయుడు దుర్వినియోగం చేశాడని ఆరోపించి అతనికి న్యాయంగ లభింపవలసిన ప్రమోషను కన్ఫర్మని చేసినది: వచ్చినఅతిథులకు ప్రత్యేకపూలహారాలు అల్పాహారాలు యేర్పాటుచేయడంలో కష్టాలు సర్క్యులర్ల ద్వారా పరిష్కరింపబడేవికావు. సర్క్యులర్లలో మానవత్వదృష్టి, వాస్తవికతా దృక్పథం, సాంస్కృతిక గ్రహణ అవసరం.

సమస్యా పరంపర

ఫానకాలం బిల్డింగ్ అంతా కారుతోంది. కూలిపోయే ప్రమాద ముంది. ఆ సంబంధించిన అధికారి సర్టిఫై చేస్తే కాని పాఠశాల మూయడానికి వీలు లేదు. ప్రధానోపాధ్యాయుడు ఈ విషయంపై అధికారులకు నివేదించాడు కాని నెలయైనా జవాబులేదు. పైఅధికారి ముద్రతోఉన్న ఒకకవరునుపోస్టుమ్యాన్ యి చ్చాడు. అది ప్రమాదానికి సంబంధించిన ప్రత్యుత్తరము కాదు. స్వాతంత్ర్య దినోత్సవం వైభవముగా జరుపుమని పాఠశాల జాతీయ పతాకం చిరుగులతో పాతదైపోయిం ది. క్రొత్త జెండా కొనడానికి బడ్జెటులేదు. కాని సర్క్యులర్లో ఆటల పోటీలు, మిఠాయి పంపకం సాంస్కృతిక కార్యక్రమం, పారితోషిక ప్రదానం అంశాలుగ షేర్కొనబడ్డవి. పైగా నివేదిక కూడ వెంటనే పంపాలి.

సెప్టెంబరులో త్రైమాసిక పరీక్షలు పరీక్షా పత్రాలు ముద్రించుటకు కాగితంలేదు. బ్లాకు బోర్డుపై వార్నీయమని అధికారుల ఉచితసలహా ప్రశ్నలు తదాదేశానుసారంగా బ్లాకు బోర్డుపై వార్నీయబడ్డవి కాని ప్రాసినది కవపడుటలేదని పిల్లల ఫిర్యాదు. ఎన్నో సంవత్సరాల క్రితం యీ బ్లాకు బోర్డు కొనబడింది. నల్లరంగు తిరిగి వేయించడానికి బడ్జెటులేదు. అనేక ప్రధానోపాధ్యాయులు మారారు కాని వేలాతీతంగా నల్లబల్లతన నల్లదనాన్ని కోల్పోయి బల్లగ మాత్రమే నిలిచిపోయింది. కొంత మంది విద్యార్థుల కాసిల పట్టువడి-ప్రధానోపాధ్యాయుని విచారణ తల్లిదండ్రుల శోకం.

గాంధీ జయంతి సర్క్యులర్ చేరమంతట ఉత్సవాలు ముగిసిన తర్వాత అందింది. అయితే సభాయి వారంగా చేయమన్నారు కాబట్టి కొన్ని దినాలైనా యీ సరికుత్రశా కార్యక్రమం నిర్వర్తించవలసిన బాధ్యత ఉంది. పత్రికలకు బడ్జెటులేదు. ఇంతలో "వెకేషన్" రైల్వే కన్సెషనులకు స్టూడెంటు దరఖాస్తులు ప్రధానోపాధ్యాయుని యింటివద్ద సంతకాలకొరకు రాత్రింబగళ్ళు విద్యార్థులు దాడి."చాచా నెహ్రూ జిందాబాద్" బజారులో పాఠశాల విద్యార్థుల ఊరేగింపులో విద్యార్థులలో ఘర్షణ-యిద్దరు విద్యార్థులు తప్పిపోయారు- విచారణ. పాఠశాలకు తిరిగి వచ్చేటప్పటికి టిబిసీళ్ళు, ప్యాలెటు చేబిలుపై ఉంది. అమ్మకానికి యెవరి ద్వారానో పైఅధికారులు పంపారు పాఠశాలకు అకస్మాత్తుగా ఇనస్పెక్టింగ్ ఆఫీసర్ రాక-పాఠశాలల్లో సర్కసు కార్యక్రమం జరుగుతోంది. ఇనస్పెక్టర్ ప్రధానోపాధ్యాయుని సంజాయిషీకోరాడు. ఉదర పోషణార్థం సర్కస్ బృందంవస్తే తప్పని సరిగా కార్యక్రమం యేర్పాటు చేయవలసి వచ్చిందని ప్రధానోపాధ్యాయుని పత్యుత్తరం.ఇనవరిలో రివల్లికు కార్యక్రమం దీపాల అలంకరణకు పైసలు లేవు.ఫిబ్రవరిలో వార్షికోత్సవం మార్చి నెలలో ఎ. జి. అభ్యంతరం. ప్రధానోపాధ్యాయుల డ్యూటీ అలవెన్సును నిలుపుచేస్తూ జూన్ నెలలో ప్రధానోపాధ్యాయునికి "అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండు"పై అకస్మాత్తుగా తబాదిలా. సెలవులలో పాఠశాలలో చోరీ దర్యాప్తునకు పోలీసుఉద్యోగిప్రవేశం.

భారత అలీన విధానానికి నైజీరియా ప్రశంసలు

లాగోస్, డిసెం 15

భారతదేశ అలీన విధానాన్ని నైజీరియా అధ్యక్షులు ఆజికిల్ ప్రశంసించారు. భారతదేశ తన అలీన విధానం ద్వారా అంతర్జాతీయ రంగంలో ఎనలేనిసేవ జేసిందని వీరన్నారు,

నైజీరియాకు భారత హైకమీషనరుగా నియమింపబడిన పి. ఎన్. హక్సర్ తన అధికార నియామకపత్రాలను నైజీరియా అధ్యక్షునికి అందచేసినప్పుడు ఆజికిల్ పై విధంగా తమ ప్రశంసల తెలిపారు. భారతదేశము సాంఘిక ఆర్థిక రంగాలలో అభివృద్ధి సాధనకు చేస్తున్నకృషి గమనార్హంగా ఉన్నదని వీరన్నారు. భారతప్రభుత్వం అమలుపరుస్తున్న విధానాలనైజీరియా ఆసక్తితో గమనిస్తున్నది.

ఇండియాకు జపాన్ చెల్లించాల్సిన నష్ట పరిహారం

టోకియో, డిసెం 15

చైనా-జపాన్ యుద్ధంలో (1937-1945) భారత దేశానికి కలిగిన నష్టానికి పరిహారాన్ని చెల్లించే విషయమై ఇండియా-జపాన్‌లు ఒక ఒప్పందానికి వచ్చినవని జపాన్ విదేశాంగ మంత్రాంగం ప్రకటించింది. ఈఒప్పందంపై జపాన్ విదేశాంగ మంత్రి మసాయోషి జహిరా జపాన్‌లోని భారత రాయబారి లాల్ జీ మహెరోత్రా సంతకాలు చేశారు. ఈ ఒప్పందము క్రింద జపాన్ భారత దేశానికి నష్టపరిహారముగా రు.120 వేలు ఇవ్వగలదు.

అణుయుద్ధం: శ్రీశ్రీ హెచ్చరిక

(గోలకొండపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెం 15

మూడవ ప్రపంచ యుద్ధమే జరిగితే అది అణుయుద్ధమే కాగలదని- అందులో మానవజాతి అంతా భస్మీభూతం అవుతుందనినిన్న సాయంత్రము ఇక్కడ జరిగిన ఒక గోష్ఠిలో మహాకవి శ్రీశ్రీ హెచ్చరించారు.

"ఆ యుద్ధం తర్వాత మాట్లాడడానికి శ్రీశ్రీ ఉండడు. వినడానికి మీరూ ఉండరు" అని సదస్యులనుద్దేశించి చెప్పారు. అజ్ఞానం, అనారోగ్యం, దారిద్ర్యం-ఈ మూడు నిజమైన శత్రువులని. వీటిని జయిస్తేనే జాతికి శ్రేయస్సు అని శ్రీశ్రీ చెప్పారు.

రైల్వే కార్మికులకై మధ్యవర్తిత్వ వ్యవస్థ

ఏర్పరచాలని ప్రభుత్వానికి శ్రీ శర్మ సూచన

కలకత్తా, డిశంబరు 15

కార్మికులలో విశ్వాసాన్ని పెంపొందించి వారి ఇబ్బందులను సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఒక మధ్యవర్తిత్వ వ్యవస్థను శాశ్వతంగా ఏర్పరచడం మంచిదని ఈస్టర్న్ రైల్వే పనివారల కాంగ్రెసు అధ్యక్షులు ఎ.పి. శర్మ ప్రభుత్వానికివిజ్ఞప్తి చేశారు.

ఈస్టర్న్ రైల్వే పనివారల కాంగ్రెసు 13వ వార్షిక సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ప్రస్తుతం ఏర్పరచబడిన సంప్రదింపుల వ్యవస్థ పారిశ్రామిక వివాదాల చట్టానికి ప్రత్యామ్నాయ ఏర్పాటు దీనిబదులు శాశ్వత మధ్యవర్తిత్వ వ్యవస్థను ఏర్పరచడం తగునన్నారు. ఇట్టి వ్యవస్థను ఏర్పరచినచో యజమానులు కార్మికులమధ్య సామరస్య పూర్వక సంబంధాలు ఉంటాయని శ్రీ శర్మ సూచించారు,

కీన్యా భారతీయులకు శ్రీమతి గాంధి సలహా

నైరోబి, డిసెం 15

కీన్యాలోని భారతీయులు కీన్యా పౌరస్వత్వాన్ని తీసుకొని ఆ దేశపునర్ నిర్మాణంలో సహకరించాలని శ్రీమతి ఇందిరాగాంధి సలహాఇచ్చారు. వీరు నైరోబిలో భారతీయుల సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

ఆఫ్రికన్‌లలో ఉత్సాహము, పట్టుదల, శక్తి విపరీతముగా ఉన్నాయని భారతీయులు వారితో చేయి చేయి కలిపి పనిచేసి భవిష్యత్తును ఉజ్జ్వలముగా నిర్మించుకోవాలని వీరన్నారు.

ఈ సమావేశంలో పాల్గొన్న కీన్యా ఆర్థిక మంత్రి జేమ్స్ గిచురు కీన్యాలో అన్ని వర్గాలవారు కలిసి మెలసి ఉంటున్నారని అందరికీ ఈదేశంలో స్థానము ఉన్నదని చెప్పారు.

నైతిక, సాంఘిక, ఆరోగ్య సభలు

హైదరాబాద్, డిసెం 15

హైదరాబాదులో ఫిబ్రవరి 1,2,3 తేదీలందు 10వ అఖిల భారత నైతిక, సాంఘిక, ఆరోగ్య సభలు జరుగుతవి.

ఆంధ్ర సంస్కృతి-చరిత్ర సమాలోచన

ఎం.ఏ. విద్యార్థుల వ్యాస సంపుట ప్రచురణకు డా॥డి.ఎస్. రెడ్డి అంగీకారం

హైదరాబాద్, డిసెం 15

ఉస్మానియా విశ్వవిద్యాలయము తెలుగు ఎం.ఏ. విద్యార్థులు ఆంధ్ర సంస్కృతి-చరిత్ర అనే విషయంపై యిటీవల సమాలోచనజరిపారు.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్ డి.ఎస్. రెడ్డి యీ సభకు అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు సమాలోచనను ప్రారంభించారు.

శ్రీ పోరంకి దక్షిణామూర్తి సదస్యులకు స్వాగతం చెబుతూ, "ఆంధ్రుల సంస్కృతి చరిత్రలో పలువురు ప్రముఖ పండితులూ, వివిధ పరిశోధనాసంస్థలూ అనల్పకృషి సలిపినప్పటికీ వారు ప్రోదిచేసిన విశేష విషయాలను సమగ్రంగా ఏ సంపుటంలోనూ గ్రథనం చేయకపోవడంవల్ల యీ విషయాన్ని పాఠ్యభాగంగా స్వీకరించేవిద్యార్థులకుచాలా నిరాశ కలుగుతున్నది. ఈ లోపంవల్ల ఏర్పడిన యిబ్బందులను తొలగించుకునేందుకుగాను డాక్టరు బి. రామరాజుగారి ప్రోద్బలంతో వివిధ అంశాలపై 17 గురు విద్యార్థులు ఒక్కొక్క వ్యాసం తయారు చేశారు. ఆంధ్రవారిత్రక భూగోళము, సిరిసంపదలు, ఆంధ్రుల నౌకాయానము, ప్రవాసాంధ్రులు, ఆంధ్రుల పండుగలూ, వర్తములూ, నోములూ, క్రీడలూ, వినోదములూ, దేవాలయములు,యాత్రాస్థలములు, వేములవాడ చాళుక్యులు, ఆంధ్రుల నాట్యకళ, శిల్పము,సంస్కృతమునకు ఆంధ్రులు చేసిన సేవ, ఆంధ్ర శిల్పము, ఆంధ్రమున నైనమతము, బౌద్ధమతము, మహ్మదీయుల పరిపాలన, వేషభూషాదర్శలంకారణములు మొదలయిన అంశాలమీద వివిధ వ్యాసాలు తయారయినాయి. వీటిపైఇంత వరకూ తెలుపడిన గ్రంథాలుచారిత్రక యుగవిభజన నసరించి వ్రాయబడినవే కాని, సమగ్ర విషయవివరణకు ప్రాధాన్యతనిచ్చిఉన్నవికావు. కనుక యీ దృఢమైన ప్రయత్నము అపూర్వమైనది అన్నారు. సంస్కృతీల చరిత్రలో అభినవేశము, అభిరుచీ అవసరమూ ఉన్నవారికి తోడ్పడే లాగున ఈ సంపుటాన్ని ప్రచురించే దుకు పెద్దలు తోడ్పడాలని అభ్యర్థించారు శ్రీ దక్షిణామూర్తి.

తరువాత, సభాధ్యక్షులు డాక్టరు డి.ఎస్. రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చేసిన కృషిని అభినందించారు. విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులయిన శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం వరిశీలనపై యీ వ్యాస సంపుటిని విశ్వవిద్యాలయ ప్రధాన ప్రచురించేదుకు ఆయన అంగీకరించారు.

అనంతరం ప్రారంభోపన్యాసకులు శ్రీ దేవులపల్లి రామానుజరావు ప్రసంగిస్తూ, యింతవరకూ వెలువడిన చారిత్రక గ్రంథాలలో ఆంధ్రప్రదేశ్ చరిత్ర, సంస్కృతులకు తగిన ప్రాధాన్యత చూపకపోవడం విచారకరమనీ ఆయా విషయాలపై అనల్పకృషి జరిపిన పరిశోధకుల విషయ సేకరణను దృష్టియందుంచుకొని ఆధునికులు చేయవలసిన పరిశ్రమ ఎంతయినా ఉన్నదనీ, ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు తలపెట్టిన యీ సత్కార్యం భావి పరిశోధకులకు ఉపకారం చేయగలదనీ అన్నారు. యుగవిభజన మాత్రమే ప్రాతిపదికగా తీసుకొనిన పూర్వగ్రంథాలకు, విషయ ప్రాధాన్యతపై రూపొందించిన ఈ వ్యాస సంపుటం తోడు కావటం సర్వథా అభిలషనీయమని కూడా శ్రీ రామానుజరావు అన్నారు,

వారిఉపన్యాసానంతరం,శిశశాంక, ఆంధ్రుల నాట్యకళపై పరిశీలనా వ్యాసం ఒకటి చదివి వినిపించారు.

శ్రీ ఆర్. వెంకటేశ్వర్రావువందన సమర్పణతో సభ ముగిసింది.

నెహ్రూతో లార్డు డెన్నింగ్ భేటి

న్యూఢిల్లీ, డిసెంబరు 15

బ్రిటన్ జస్టిస్ లార్డు డెన్నింగ్ తమ సతీమణితో ఇక్కడికి వచ్చారు. 12 రోజులపాటు ఇండియాలో పర్యటిస్తారు. ప్రధాన మంత్రి నెహ్రూను, న్యాయమంత్రి శ్రీఎ.కె. సేన్‌ను, భారత ప్రధాన న్యాయమూర్తిశ్రీబి.పి.సిన్హాను,శ్రీమతిలక్ష్మీ మీనన్‌లను వారు కలుసుకున్నారు.

విషాపకరంతిని 7 గురు బాలలు మృతి

మదురయ్, డిసెం 15

శివకాశిలోని మునిసిపల్ హయ్యర్ ఎలిమెంటరీ స్కూలులోని ఏడుగురు బాలలు విషఆహారాన్ని భుజించడంవల్ల మరణించారని విశ్వసింపబడుతున్నది.

స్కూలు అధికారులు యిచ్చిన మధ్యాహ్న భోజనాన్ని తిన్న మీదట పన్నెండుమంది విద్యార్థులకు విరేచనాలు పట్టుకున్నాయి. వారిని ప్రభుత్వాసుపత్రిలో చేర్చగా అందు ఏడుగురు మరణించారు.

యువజన వినోద గృహాలు

అల్లరిగా తిరిగే వారికి ఆకర్షణ

జాన్, డిసెం 15

జనరద్దీవున్న ఒక నగర వీధిలోని మామూలు ఇంటి ముఖద్వారం వద్ద వినోద గృహం అని వ్రాసివుంది. దానిలో నుంచి సంగీతం, నవ్వులు, టేబుల్ టెన్నీసు, బంతుల మోతలు వినవస్తాయి. 14-17 సంవత్సరాలమధ్య వయస్సుగల బాలురు ఒక గోటచేరిజోరుగా వాదించుకుంటూ, సంగీతం రికార్డులు వింటూ వుంటారు. మిగతా గదుల నుంచి వచ్చే ధ్వనులు కూడా వింటూవుంటే ఆగృహంలో దాదాపు 50-60 మంది యువకులు వున్నారనిపిస్తుంది. వీరికంటె కాస్త పెద్ద వాడుగావున్న వ్యక్తి తాను ఈ గృహనిర్వాహకుడనని చెబుతాడు. ఇలాంటి గృహాలు ఈ మధ్యకాలంలో చాలా పుట్టుకొచ్చాయంటారు. పది సంవత్సరాలుగా వీటి అనుభవం వున్నా, ఇవి ఇంకా ప్రయోగదశలోనే వున్నాయి.

పెద్ద నగరాలలోని యువకులకు క్లబ్బులు, ఆటల ద్వారా కాలక్షేపం జరగనప్పుడు, వారికి ఇంకా కావలసింది ఏమిటనేది పశ్చిమ జర్మనీ అధికారులు ఆలోచించి, బిటన్‌లోనిక్లబ్ హోమ్స్ నమూనాలో వినోద గృహాలను ఏర్పాటు చేశారు. పెక్కుమంది అల్లరి పిల్లలను ఒంటరి జీవితం నుంచి తప్పించి, అభిరుచులు పరిశీలించిన ఇతర బాలురతో చేర్చి, జట్టు కట్టించి ఇంతవరకు వారికితెలియని విషయాలు తెలియజెప్పి, వారి అభిరుచులను పెంచారు. ఇందుకు యువకులందరూఇష్టంగానే తమకు తాము వచ్చేవారు. బలవంతమనేది లేదు బజారులో ఆకర్షణీయంగా కనిపించే అల్లరి చిల్లరి పనుల మీదనుంచి దృష్టిని మరల్చగల కార్యకలాపాలను ఈ వినోద గృహంలోని అధ్యాపకుడు వీరికి చూపవలసి వుంటుంది.

యువకులు తరచుగా తమ తమ్ముళ్లను కూడా తమ వెంట గృహాలకు తీసుకువస్తారు. ఇది గృహనిర్వాహకులకు కష్టమైనా, అందుకు వారు అంగీకరిస్తారు. పిల్లలు చదువుకొనడానికి అనువుగా ఒక గది, తగిన పుస్తకాలు దినిలో వున్నాయి. ఒక మూల చిన్న పిల్లలు ఆడుకొనడానికి వీలుగా ఆట వస్తువులు కూడా వుంటాయి. ఒక పొదుపు పెట్టె కూడా వుంది. దబ్బు పొదుపు చేసుకోవటంలనేది దీనిద్వారా అందరికి అబ్బింది. సినిమాలు చూపడానికి, చెస్ ఆడుకొనడానికి టెల్విజనే చూడడానికి, టేబుల్ టెన్నిస్ పోటీలకు, జాజ్ సంగీతం వినడానికి, మల్లయుద్ధాలకు, తోచిన చేతిపనులు చేయడానికి కూడ ఇందులో వసతులు వున్నాయి. అప్పుడప్పుడు గోష్ఠులు ఏర్పాటు చేస్తారు. అధ్యాపకునికి పలుకుబడి ఉపయోగించడానికి ప్రయత్నమే జరగదు. ఆధునికనగరం యువకులలో విమర్శనాదృష్టి, తటపటాయింపు హెచ్చు, స్వతంత్రంగా వుండదలుస్తారు. తమకు నీతులు చెప్పడానికో, దర్పం చూపడానికో ప్రయత్నం జరుగుతుందని పసికట్టిన వెంటనే క్లబ్బుల నుంచి వీరు వెళ్ళిపోతారు

వినోదగృహనాయకుల, నిర్వాహకుల, అధ్యాపకుల వ్యక్తిత్వం మీదనే అన్ని ఆధారపడి వున్నాయి. వీరిలో చాలామంది శిక్షణపొందిన యువకులు, విద్యావంతులు, మాజాభికారులు, మేము చూచిన ఒక వినోద గృహంలో ఒక కలప కార్ఖానా, ఫొటో లేబొరేటరీ, రేడియో మరమ్మతుల కేంద్రం వున్నాయి. ఇవి పెక్కుమంది ఆకర్షించాయి, వీనిలో నిరంతరం పనిచేసుకోవచ్చు. వీనిద్వారా యువకులు తమ తెలివితేటలను గ్రహించగలరు. ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోగలరు. అయితే ఈ కార్యకలాపాలలో సహాయపడి, అవి పూర్తిగా వారికి వినియోగపడేటట్టు తోడ్పడే అనుభవజ్ఞులయిన పనివారు లభించడం కొంతవరకు కష్టం. ధనికుల నివాస ప్రాంతాలలోను, పట్టణాల శివార్లలోను కూడా ఇలాంటి గృహాలు వున్నాయి. వాటిపని సులభం. ప్రాంతీయ ప్రభావ ప్రతినిధులుగా కలిసిన పిల్లల జట్టులతో పని మరీ సులభం. పిల్ల కార్మికులు, స్కూలు పిల్లలు, అప్రెంటిస్సులు వంటి వారు మాత్రమే అయితే కార్యకలాపం తగినంతగా వుండదు. వారిని మిళితం చేసి, తద్వారా విభిన్న సమస్యలను పరిష్కారం చెయ్యాలి. అల్లరి బాలికల సంగతి యింకా అపరిష్కృతంగా వుంది. వారి మానసిక ప్రవృత్తి నేటి వినోదగృహాల పద్ధతికి అనువయిసదిగాలేదు. బాలికలు ఒంటిగా వుండదలుస్తారు. తప్ప, జట్టులుగా చేరరు. అభిరుచులను బట్టి కాక వ్యక్తిగతమయిన స్నేహంతో కలిసి మెలిసిపోతారు. ఈ గృహాలకు వచ్చే బాలికలు ఉత్తములుఅయినా, వారి రాక యువకుల కార్యకలాపాలకు భంగం కలిగించేమాట నిజం.

అప్పుడప్పుడు డ్యాన్సింగు పార్టీలు జరుగుతాయి. యువకులు స్వయంగా జాజ్ బ్యాండును కడతారు. బాల

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైద్యశాఖ

ప్రకటన

జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రి సంగారెడ్డి మరియు మెదక్ జిల్లాలోని ఇతర ఆస్పత్రులలో 1964-65 సం॥ నకు ఆహారపదార్థముల సప్లయికి టెండర్లు కోరబడుచున్నవి.

జిల్లా హెడ్ క్వార్టర్స్ మరియు మెదక్ జిల్లాలోని ఇతర ఆస్పత్రులలో 1-4-1964 నుండి 31-3-1965 వరకు రాబోవు సంవత్సరమునకు ఆహారము మరియు ఇతర వస్తువుల సప్లయికి డూప్లికేట్‌లో సీల్డుటెండర్లలో యీ సంస్థల మెడికల్ ఆఫీసర్లకు 27-1-1964 సోమవారం సా॥ 2-0 గం॥ కు అందజేయవలెను.

1. జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రి సంగారెడ్డి.
2. తాలూకా హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రి: మెదక్.
3. .. .. సిద్దిపేట.
4. .. .. జోగిపేట.
5. .. .. జహీరాబాద్.
6. .. .. నర్సాపూర్.
7. .. .. గజ్వెల్.
8. .. .. నారాయణ్‌ఖేడ్.
9. సివిల్ ఆస్పత్రి సదాశివపేట.
10. .. .. కోహిర్.
11. .. .. పటాన్‌చెర్వు.

పైన పేర్కొనబడిన 8 ఆస్పత్రులలో కోరబడే ఆహారపదార్థముల షెడ్యూల్ దిగువ గ్రూపులలో విభజించబడును.

గ్రూప్ I బ్రొవిజన్స్ & ఆయిల్‌మన్ స్టోర్స్.
గ్రూప్ II పాలు, వెన్న.
గ్రూప్ III రొట్టె, బిస్కట్లు.
.. IV గుడ్లు, మాంసం.
.. V పండ్లు.
.. VI కూరలు.
.. VII బొగ్గు, వంటచెఱకు.
.. VIII బట్టల సోడా, కిరోసిన్, ఇతర చిల్లర వస్తువులు.

ప్రతి ఆస్పత్రికి కోరబడిన టెండర్ నిబంధనల కాపీలు, వస్తువుల షెడ్యూలు మరియు టెండర్ ఫారముల 2 కాపీలను దరఖాస్తుపైన లేక వ్యక్తిగతంగా సంబంధించిన సంస్థ వద్ద 10-12-1963 నుండి 25-12-1963 సా॥ 2-0 గం॥ వరకు పొందవచ్చును. దరఖాస్తులపెట్ట ప్రతి ఆస్పత్రికి వస్తువుల ప్రతిగ్రూపుకు రు. 5/- (ఐదు రూపాయలు) చెల్లించి చలాన్ రసీదు జతపరుచవలెను. ప్రతిఫారముల సెట్టుకు సేల్స్‌టాక్స్ 0-10 న.పై. వసూలు చేయబడును. ప్రతి ఆస్పత్రికి ప్రతిసెట్టుకు రు. 5/- రుసుమును రిజర్వు బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేక ఏ ప్రభుత్వ ట్రెజరీ లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేక వాటి బ్రాంచీలలో "XXIII మెడికల్ మిస్ లేనియస్" అకౌంట్ వద్దుక్రింద చెల్లించి విడిచలాన్‌లు పంపవలెను.

నోటు :- i ప్రతి టెండరువెంట 1-10-1963 లేక తరువాత తహసీల్‌దారుచే సంతకం చేయబడిన సాలవెన్సీ సర్టిఫికెట్ లేక గెజిటెడ్ ఆఫీసర్‌చే రూఢిపరుచబడిన ఫొటోకాపీని జతపరుచవలెను.

ii గ్రూప్ I వస్తువులకు రు. 10,000/- (రూపాయలు పదివేలు) మరియు ఏ గ్రూప్ అయిన లేక అన్ని గ్రూపులు 2 నుండి 8 వరకు గల వాటికి రు. 5,000/- (రూపాయలు ఐదు వేలు) తక్కువ లేకుండా: అన్ని వస్తువుల మొత్తం 8 గ్రూపులకు రు 15000/- (రూపాయలు పదిహేనువేలు) తక్కువలేనట్టి మొత్తము సాలవెన్సీ సర్టిఫికెట్‌తో వుండవలెను. అయితే ఈ సాలవెన్సీ, ఆర్థికపరిమితులు తాలూకా లేక సివిల్ ఆస్పత్రులలో ఏరయిన 30 పడకలకు తక్కువవున్నట్టి వాటికి వర్తించదు. అట్టిసంస్థలకు ఆర్థికపరిమితిని రు. 5,000/- (రూపాయలు ఐదు వేలు) మరియు రు. 2,000/- (రూపాయలు రెండు వేలు) గలవు.

(సం) సి. భద్రయ్య
జిల్లా మెడికల్ ఆఫీసర్ మరియు,
సూపరింటెండెంట్ ఆఫ్ హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రి, సంగారెడ్డి.

22-12-63 న ఇల్లు వేలం

కుత్బీగూడ (ఇసామియా బజార్ వద్ద)లో గల ఒక ఇంటిని వేలంలో అమ్మదలచియున్నాము. స్థలవైశాల్యం 388 చ. గ. ప్లింత్ వైశాల్యం సుమారు 2,000 చ. అ. నిర్మాణం జాక్ ఆర్చ్. గ్యారంటీగా పెద్దభాగము ఖాళీ స్వాధీనం యివ్వబడును. మహారాష్ట్రులు, ఇతర శాకాహార వ్యక్తుల పరిసరములలో గలదు.

ఈ అవకాశాన్ని పోగొట్టుకొనకండి :

షా అండ్ కంపెనీ,
(సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్)
హిమాయత్‌నగర్ పోస్టాఫీసు ఎదుట
లిబర్టీ రోడ్, హైదరాబాద్-29
ఫోన్: 85848

(Kiran)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్స్ శాఖ

చిట్ టెండర్ నోటీసు

దిగువ నుదహరింపబడిన పనులకై రిజిష్టరైన PWD కంట్రాక్టర్లనుండి మరియు పేరు పొందిన సంస్థల నుండి సీలువేయబడిన టెండర్లను విలువబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్ట్ స్వభావము	ధరావతు మొత్తము	అధనపు ధరావతు మొత్తము	టెండర్ పత్రముల ఖరీదు	పనిపూర్తి చేయవలసిన కాలము
1.	యూసుఫ్ గూడ యందు అడ్మినిస్ట్రేటివ్ భవనముల నిర్మాణము - హైదరాబాదు	L. S.	రు. 11,600/-	రు. 11,600/-	రు. 46/-	12 నెలలు
a.	బటాలియన్ కార్యాలయము					
b.	జెల్ ఆఫ్ ఆర్మ్స్ మరియుగస్తీ వారి క్వార్టర్లు					
c.	ముడు సామాగ్రి నిల్వచేసే కొట్టము (Magazine)					
d.	స్టోర్సుకు రెండు హాలులు					
e.	I. బటాలియన్ ఆసుపత్రి					
f.	80 మోటార్లకు గ్యారేజీలు.					

1. టెండర్లను 8-1-1964 తేది సాయంత్రము 3-30 గంటల వరకు స్వీకరింపబడును. మరియు దిగువ సంతకము చేసినవారిచే అదేరోజు సాయంత్రము 4-00 గంటలకు తెరువబడును.
2. టెండర్ పత్రములు, షెడ్యూల్లు మొ॥ పత్రములు 1-1-1964 తేది నుండి 7-1-1964 తేది వరకు పైన పేర్కొన్న టెండర్ పత్రముల ఖరీదును నగదు రూపమున ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ ప. వ. శాఖ స్పెషల్ బిల్డింగ్స్ డివిజన్ నెం. 8 కార్యాలయములో చెల్లించి రసీదునుపొంది దానినే దిగువ సంతకము చేసిన వారి కార్యాలయములో దాఖల్ చేసికొని పొందవచ్చును.
3. టెండర్ కొరకు దరఖాస్తులు పెట్టుకొనుటకు ఆఖరు తేది 31-12-1963 మరియు దరఖాస్తులు 31-12-1963 తేది తరువాత సాధారణముగా చెల్లనేరవు.

Sd/- (యం. శేషమాధవరావు)
సూపరింటెండింగ్ ఇంజనీయర్, పి. డబ్ల్యు. డి.
హెడ్ క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాదు - (ఆం-ప్ర)

కరీంనగర్ జిల్లావార్తలు

కరీంనగర్, డిసెం 15

గంగాధర గ్రామంలో మురికికాలువల నిర్మాణానికిగాను గంగాధరపంచాయతీ సమితి నవంబర్ మాసములో 2,567 రూపాయలు ఖర్చు చేసింది. ప్రజారోగ్యం మురికి నిర్మూలనకుగాను మరొక రూ. 2,841.45 ధనం ఇంకా మిగిలి ఉన్నది. ఈ ధనాన్ని మంచి నీటి బావుల త్రవ్వకానికి ఉపయోగిస్తారని తెలుస్తున్నది.

హుస్నాబాద్

ప్రజారోగ్యం మురికినిర్మూలనకార్యక్రమాలకు హుస్నాబాదు పంచాయతీ సమితి నవంబర్ మాసంలో 609.03 రూపాయలు ఖర్చుచేసింది.

పారిశ్రామికఅభివృద్ధికార్యక్రమాలకు ఈ పంచాయతీ సమితి 1,955 రూపాయలు ఖర్చు చేసింది. పంపుకు విద్యుత్తు రూ॥ 455.50 వినియోగించటం జరిగింది. రోడ్లనిర్మాణం రాకపోకల సౌకర్యాలకుగాను ఈ బ్లాకుకు 10 వేల రూపాయలు మంజూరుఅయినవి. కార్యక్రమాలుకొనసాగుతున్నది.

సుస్తులాపూర్ బ్లాక్

సుస్తులాపూర్ బ్లాక్ మంచినీటి బావుల త్రవ్వకానికి వెయ్యి రూపాయలు ఖర్చు చేసింది. పరిపాఠశాలల భవన నిర్మాణాలు కూడా చేపట్టింది.

కండ్రికర్ల గ్రామ వాలంటీర్ దళం కృషి

మెట్‌పల్లి పంచాయతీసమితి కండ్రికర్ల గ్రామ వాలంటీర్ దళం చేపట్టిన 6 వందల రూపాయల ఖర్చు అంచనాగల రోడ్ల నిర్మాణ కార్యక్రమము పూర్తి అయింది. ఆరపేట గ్రామంలో కాల్వల మరమ్మతు జరిగింది. అందుకుగాను 250 రూపాయలు వ్యయము అయింది. చినమెట్టపల్లిలో 2 వందల రూపాయల విలువగల రోడ్డు పని జరిగింది.

.....

నాసిక్ లోకసభ స్థానం:

శ్రీ చావన్‌కు పెర్నాండజ్ పోటీ నిల్చే అవకాశం

బొంబాయి, డిసెం 15

రక్షణ మంత్రి శ్రీ చావన్‌కు వ్యతిరేకంగా నాసిక్ లోకసభ నియోజకవర్గంనుండి సోషలిస్టు కార్మిక నాయకుడు శ్రీ పెర్నాండజ్ పోటీచేయవచ్చునని తెలుస్తున్నది.

శ్రీ పెర్నాండజ్ నిన్న నాగపూరు నుండి ఇక్కడకు రాగానే రైలు స్టేషన్‌లో ఘనమైన స్వాగతం యివ్వబడింది. తన పార్టీకోరినట్టయితేతప్పకుండా పోటీ చేయగలనని శ్రీ పెర్నాండజ్ విలేఖరులకు తెలియజేశారు.

.....

శ్రీ బి. పి. మౌర్య అరెస్టు

రిపబ్లిక్ పార్టీ నిరసన

హైదరాబాద్, డిసెం 15

రిపబ్లికన్ పార్టీ లోకసభ సభ్యుడు శ్రీ బి. పి. మౌర్యను అరెస్టు చేసినందుకు ఆంధ్రప్రదేశ్ రిపబ్లికన్ పార్టీ ప్రభుత్వాన్ని విమర్శించింది.

పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నప్పుడు ఒక సభ్యుడిని అరెస్టుచేయడం కేవలం అధికార దుర్వినియోగం తప్ప మరొకటి కాదని వారు పేర్కొన్నారు.

సోవియట్ సైనికబలంలో కొంత తగ్గింపు

మాస్కో, డిసెం 15

సోవియట్ యూనియన్ తన సాయుధ బలాలనుకొంత తగ్గించే విషయమై ఆలోచిస్తున్నదని సోవియట్ ప్రధాని కృష్చేవ్ తెలిపారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో నిన్న కృష్చేవ్ ఈ అంశాన్ని వెల్లడిచేశారు. కృష్చేవ్ తమ ప్రసంగంలో అంతర్జాతీయ వ్యవహారాలు సోవియట్ విదేశాంగ విధానంగూర్చి చర్చించారు. సోవియట్ ప్రభుత్వం సాయుధబలాలు కొంత తగ్గించడానికి యోచిస్తున్నదన్నారు. సోవియట్ దేశానికి అవసరమైనట్టి అర్థబలం, అంగబలం అన్నిశక్తులూ ఉన్నాయని ఎట్టి దురాక్రమణనైనా అణచివేయగలదని చెప్పారు. 1964 బడ్జెటులో సైనిక వ్యయం కొంత తగ్గింపబడుతుందని అన్నారు వీరు.

గౌరవవందనానికి యన్. సి. సి. కేడెట్లు కొరత?

హైదరాబాదు, డిసెం 15

జోర్డాన్ రాజుకు గౌరవ వందనాన్ని సమర్పించేందుకు నగరములోని యన్. సి. సి. కేడెట్లు యిటీవల యూనివర్సిటీ క్యాంపస్ ఉద్యాన వనములో జరిపిన రిహార్సల్స్‌కు 170 మంది క్యాడెట్లు సమకూరక, లోటు పూర్తి చేయడానికి యోతో పాటు ఇన్‌స్ట్రక్టర్లు కూడా వరుసలో నిల్చొనవలసిన పరిస్థితి ఏర్పడింది.

కేడెట్లకు శిక్షణ ఇచ్చే వారు తమ దగ్గర శిక్షణ పొందేవారితో కలిసి నిల్చొనడానికి ఇష్టపడనప్పటికీ హవల్దార్ మేజర్ బలవంతంపై ఐదుగురు ఇన్‌స్ట్రక్టర్లు వరుసలో నిల్చొన్నారు.

కొంత సేపటి తరువాత పర్యవేక్షణకై అక్కడకు వచ్చిన లెఫ్టినెంట్ కర్నల్ ఎర్ర బాడ్జీలు ధరించి ఉన్న వీరిఐదుగురిని గుర్తుపట్టి వరుసలోనుండి బయటికి పిలిచి తన క్రింది అధికారి ఆజ్ఞలను త్రోసిపుచ్చాడు.

నగరంలో వివిధ కళాశాలలకు చెందిన కొన్నివేల మంది విద్యార్థులు ఐదు బటాలియన్‌లలో యన్. సి. సి. శిక్షణ పొందుతున్నప్పటికీ 170 మంది సమకూరకపోవడం ఆశ్చర్యం. ఎన్. సి. సి. వర్గాలద్వారా తెలిసిన సమాచారాన్ని బట్టి దృఢకాయులై సమర్థత కలవారనే మిషతో బహుకొద్దిమందినే అధికారులు ఈ కార్యక్రమానికి ఎన్నిక చేయడం వలన కొరత ఏర్పడిందని తెలియవచ్చింది.

శిక్షణ పథకానికి, సంవత్సరానికి కొన్ని లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నప్పటికీ, ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగటం విద్యార్థులకు కూడానిరుత్సాహాన్నికలుగజేస్తున్నది. (ఒ. వి)

.....

తార్‌బన్ మసీదు

హైదరాబాదు, డిసెం 15

శాసన సభ్యుడు శ్రీ సలాహుద్దీన్ అవాయిసీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని కలుసుకొని, తార్‌బన్ మసీదు కూలగొట్టిన విషయంలో విచారణ జరపవలసినదని కోరుతూ ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

.....

ఝూకు కామన్‌వెల్తు కార్యదర్శి పదవి

జనవరి 15న ఇండియాకు రాక

అట్టావా, డిసెం 15

భారత విదేశవ్యవహారాలమంత్రిత్వ శాఖలో కామన్‌వెల్తు కార్యదర్శిపదవి చేపట్టడానికి అట్టావాలోని భారత హైకమీషనర్ శ్రీ సి.ఎస్.ఝూ జనవరి 13వ తేదీన ఇండియాకు తిరిగి వస్తారు. అట్టావాలో ఆయన స్థానే ఎవరిని నియమించేదీ ఇంకా ప్రకటితం కాలేదు.

.....

'అట్లాంటిక్ భాగ స్వామ్యం' ఏర్పాటు వాంఛనీయం

ప్యారిస్, డిసెం 1-

యూరోపు మరియు అమెరికా మధ్య "అట్లాంటిక్ భాగస్వామ్యము" ఏర్పరచుకోవడానికి ప్రస్తుతము అవకాశ ముందనీ, వాంఛనీయమనీ ఇక్కడ సమావేశమవుతున్న 17 దేశాల యూరోపు మంత్రి మండలి నిర్ణయించింది.

—....

శ్రీ హయగ్రీవాచారి పర్యటన

ప్రాంతీయ సంఘ అధ్యక్షుడు శ్రీ హయగ్రీవాచారి ఈనెల 16 న వరంగల్ వెళ్ళనున్నారు. ఈ పర్యటనలో శ్రీ చారి సంగం పంచాయతీ సమితి సమావేశంలో పాల్గొని 20 వ తేదీన నగరానికి తిరిగి వస్తారు.

ఉపాధ్యాయ గిల్డు కేంద్ర కార్యవర్గ ఎన్నికలు

హైదరాబాద్, డిసెం 15

తెలంగాణా ఎయిడెడ్ మరియు ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయుల "గిల్డు" కేంద్ర కార్యవర్గానికి సుల్తాన్ బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిన్న సాయంత్రం ఎన్నికలు జరిగినవి. శ్రీయుతులు జె. వి. అయ్యర్ అధ్యక్షులు, టి.ఆర్. పి పిల్, అంజాదాసీరాను బాగీర్‌దార్ ఉపాధ్యక్షులు, నారాయణమూర్తి ప్రధాన కార్యదర్శి, భజరంగ్‌సింగ్, సయ్యద్ జాఫర్ సంయుక్త కార్యదర్శులు, వి. వెంకటేశ్వర్లు కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

రాష్ట్రోపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ యోగీందర్ ఎన్నికల నిర్వహణ అధికారిగా ఎన్నికైనారు.

.....

దక్షిణ వియత్‌నాం విమానప్రమాదంలో 11 మంది దుర్మరణం

సైగాన్, డిసెం 15

దక్షిణ వియత్‌నామ్‌లో నిన్న జరిగిన హెలికాప్టర్, విమాన ప్రమాదాలలో 11 మంది జాడతెలియడము లేదు. బహుశా వారు మరణించి యుంటారని అనుకుంటున్నారు.

—



హైదరాబాద్-ఎ

మంగళవారం డిసెంబరు 17

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: (విజయవాడ నుండి రిలే), 6-55సూక్తి ముక్తావళి: 7-00 తె-వా, 7-15 ఈమాసపు పాట. 7-20 సంగీత శిక్షణ (హిందీ), 7-30సుగంధసంగీత్: 7-45రాగ మంజరి, 8-00ఆం-వా, 8-15 విజయవాడవలె, 8-30, విజయవాడ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నతపాఠశాలలకు, 12-10 ఉన్నత పాఠశాలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 పనితావాణి (విజయవాడనుండి రిలే), 1-30 వార్తాగోష్ఠి: నిలయ విద్వాంసులు, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ వివలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు వివలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 సుగం సంగీత్, 6-30 నగర వాణి, 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 హైదరాబాద్ వివలె, 7-45 రేడియో వార్తావాహిని, 8-00 మీరు కోరిన పాటలు, 8-30 పేరిసు బ్రావు: వయొలిన్, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి రిలే, 10-00 ఎ.ఆర్. గజేంద్రగడ్కర్ వేణువు. 10-30 ఆం-వా. 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥ 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై) (హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎవలె, 9-00 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎవలె, 12-10 గాత్రకదంబం. 12-30 హైదరాబాద్ ఎవలె. 2-00పేరిసుబ్బారావు: వయొలిన్, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎవలె, 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సాహిత్యనందిని (విజయవాడ నుండి రిలే), 7-45 హైదరాబాద్ ఎవలె, 9-15 ఆంగ్లంలో, 9-25 విరామసంగీతం 9-30 హైదరాబాద్ ఎవలె, 10-00ఎమ్.ఎల్.వసంతకుమారి తిరువళ్ళూర్ సుబ్రహ్మణ్యం: వయొలిన్ తంజావూర్ కృష్ణమూర్తి రావు: మృదంగం టి.ఎన్. బి ల్వాదిరి అయ్యర్: ఘటం, 10-00 హైదరాబాదు ఎవలె, 10-35 ప్రసారసమాప్తి.

హైదరాబాదు-సి

245.9 మీ (1220 కిలోసై)
వివిధభారతి (రిలే)

విజయవాడ

(357.1 మీ 840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగము, 7-30 బడేగులాం అలీ ఖాన్, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గేయాలు, 8-30 ఎమ్. డి. ఖాసింసాహెబ్: క్లారినెట్, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానం, 11-40 ఉన్నత పాఠశాలలకు, (హైదరాబాదు నుండి రిలే), 12-10 భారత దేశం: వైనాభూతం, 12-20 గానసుధ, 12-30 కార్మికుల కార్యక్రమము. [హైదరాబాద్ నుండి రిలే], 1-00 పనితావాణి, 1-30 లలిత సంగీతము, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్యనందిని, 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాదు నుండి రిలే), 8-00పాంచజన్యం రూపకం, 8-30 ఉభయకుశలోపరి. 8-45 ఫిల్మ్ సంగీతం, 8-55 ప్రస్తుతాంశము, 9-00ఆం-వా, 9-15ఆంగ్లంలో, 9-25 లలితసంగీతం, 9-30 ఆంగ్లంలో, 10-00 ఎమ్.డి. ఖాసింసాహెబ్: క్లారినెట్, 10-30 ఆం-వా, 10-35 ప్రసారసమాప్తి.

విజయవాడ-బి

200 మీ (1500 కిలోసై)
వివిధభారతి (రిలే)

చౌఎన్‌లై విదేశీ పర్యటన ఉద్దేశం?

పెకింగ్, డిసెం 15

రష్యాతో చైనాకుగల వివాదాలు క్షీణిమించి రాగానపడుతున్నదృష్ట్యా ఆసియా-ఆఫ్రికా దేశాల సద్భావన పొందాలన్న ఉద్దేశంతో ప్రధానమంత్రి చౌఎన్‌లై విదేశీ పర్యాణాని పూనుకొన్నట్లు ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు. చౌఎన్‌లై వయస్సు 65 సంవత్సరాలు. ఆయనవెంట 40 మంది పరివారము ఉంది. ఈజిప్టులో రెండు వారం రోజులుంటారు. అక్కడే విదేశాంగ మంత్రి మార్షల్ చెన్యీ చౌఎన్‌లైను కలుసుకుంటారు. ఈ ఇరువురు చైనా నాయకులే అల్జీరియా, సెనెగాల్‌లో కూడా పర్యటిస్తారని అధికారికముగా వెల్లడిఅయినది. వారు ప్రత్యేకరీతిలో పాకిస్తాన్ పర్యటిస్తారని తెలుస్తున్నది. ఉభయులు కలిసిగానీ లేదా వేర్వేరుగా గానీ పెక్కు ఇతర దేశాలు కూడా పర్యటిస్తారనిలభిస్తున్నది. వాటిలో ఘనా, గినియా, మాలి, టాంగనీకా, ఉగాండా, సోమాలియా, అల్బేనియా, సిలోన్, బర్మా పేర్లు వినవస్తున్నవి.

—....

తూర్పు జర్మనీ రాష్ట్ర పరిగణన సమస్య

న్యూయార్క్, డిసెం 15

తూర్పు జర్మన్ రాష్ట్రాంతర్జాతీయ హోదాను పరిగణించడానికి అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు మొండిగా తిరస్కరించినందుకు తూర్పు జర్మనీ నిన్న సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు పంపిన ఒక లేఖలోనూ ఆక్షేపణ తెలియజేసినది.

.....

విజయవాడ, ఇండియా-అమెరికా సాంస్కృతిక సంఘం శాఖ

విజయవాడ, డిసెం 15

విజయవాడ, ఇండో - అమెరికన్ కల్చరల్ అసోసియేషన్ ఈ మధ్యటి. ఎస్. రామారావు ఎం. ఎల్ సి. అధ్యక్షతన సమావేశమైనప్పుడు ప్రెసిడెంట్ కెన్నడీ మృతికి సంతాపాన్ని తెలుపుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

మిస్ సైంథియామైర్స్ కెన్నడి ఏర్పరచిన శాంతిదళాలు ఇప్పటికీ పని చేస్తున్నాయని ప్రపంచపు అన్ని ప్రాంతాల ప్రజలు వారి శాంతి స్థాపన కృషిని ప్రశంసించారని అన్నారు. మిస్ జార్జిటినే కెన్నడి మానవుల సమానత్వానికి సమానహక్కులకు కృషిచేశారని నివాళులర్పించారు. ఈ అసోసియేషన్ అధ్యక్షులు షరీఫ్ హుసేన్ మనదేశంపట్ల కీర్తిశేషులు కెన్నడికి గల ప్రేమాదరాభిమానాలతెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వాణిజ్య పరిశ్రమల శాఖ

చిట్ టెండర్ నోటీసు

ప్రసిద్ధి పొందిన రిజిష్టర్డు సంస్థలను డిగాని, పబ్లిక్ వర్క్స్ శాఖ కంట్రాక్టర్లనుండిగాని, బ్రోలాలి స్టేషను నిలువమునగల ఇండస్ట్రియల్ ఎస్టేటునకును, వికారాబాదునందుగల ఇండస్ట్రియల్ ఎస్టేటునకును సంబంధించిన పనులకై సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

సీరియల్ నెంబరు	పని వివరము	కంట్రాక్టు మొత్తము (సుమారు)	ధరావతు విధము	టెండర్ పత్రము ఖరీదు	టెండర్ ఫారం ఖరీదు + అమ్మకపు పన్ను
1	2	3	4	5	6
1.	40'-0" మరియు 28'-6" క్లియర్ స్పాన్లు గల మైల్డు స్టీలు ట్రస్సులను (Mild Steel Trusses) తగు సైజులు గల పర్లిన్స్ (Purlins) తో గూడి సరఫరాచేసి అమర్చుటకు.	రు. 1,48,950/-	K-2	రు. 3590/-	రు. 15/- + 30 న.పై.

గమనిక:

1. టెండర్లు తే. 8-1-1964 వరకు ఈ దిగువ సంతకము చేసినవారిచే తీసికొనబడి అదే దినము సాయంత్రం 4-0 గంటలకు వారి ఆఫీసునందు తెరువబడును. టెండర్లు తెరువబడు సమయమునందు టెండరుదార్లు గాని లేక వారి ప్రతినిధులుగాని హాజరు కావచ్చును.

2. టెండర్లు నియమిత ఫారమునందు చేయవలెను. టెండరు ఫారములు 6వ కాలమునందు పేర్కొనబడిన ఎక్కొక్క సెట్టునకు కావలసిన సొమ్మును చలానుద్వారా చెల్లించి యీ దిగువ సంతకము చేసినవారి ఆఫీసునుండి దరఖాస్తుచేసి పొందవచ్చును. టెండరుఫారముల ఖరీదు చలాను రూపమున చెల్లింపవచ్చును అందుకు క్రెడిట్ హెడ్డు (Credit Head) "XXIX Industries 'a' Industries-A-General Receipt - Cost of Tender Schedules" అమ్మకపు పన్నునకు ప్రత్యేకముగా చలాను చెల్లింపవలెను. అందుకు మేజర్ హెడ్డు (Major Head) "XII A other taxes - duties B - D. other items - sales tax" సూపరింటెండింగ్ ఇంజనీరు, స్పెషల్ సివిల్ ఇంజనీరింగ్ సర్కిల్, వాణిజ్య పరిశ్రమలశాఖ హైదరాబాదు వారిపేరిట చెల్లింపవలెను.

3. టెండరు డాక్యుమెంట్లు తే. 30-12-63 నుండి తే. 6-1-64 వరకు అమ్మబడును.

4. ఇన్‌కమ్‌టాక్సు క్లియరెన్సు సర్టిఫికెటు దాఖలుచేయగల సంస్థలు గాని కంట్రాక్టర్లుగాని మాత్రమే పై పనులకు టెండరుచేయుటకు అర్హులు.

5. పనులు M.D.S.S of August 1951 (Reprint in 1956) ప్రకారము కొనసాగవలెను.

6. ఎగ్జెక్యూటివ్ ఇంజనీరు, స్పెషల్ సివిల్ ఇంజనీరింగ్ డివిజన్ నెం. 1 వాణిజ్య పరిశ్రమలశాఖ హైదరాబాదు వారిపేరిట చలాను ద్వారాగాని లేక హైదరాబాదునందు క్యాష్‌కాగల షెడ్యూల్డు బ్యాంకుయొక్క బ్యాంకు డ్రాఫ్టు ద్వారాగాని చెల్లింపవలెను. హైదరాబాదు స్టేటు బ్యాంకు హైదరాబాదునందు చెల్లించు చలానునకు ఎగ్జెక్యూటివ్ క్రెడిట్ హెడ్డు 'T' Deposits and advances-part II deposits not bearing interest and other deposits - accounts - deparment and judicial - civil deposits - revenue deposits - earnest money deposits" - ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, స్పెషల్ సివిల్ ఇంజనీరింగ్ డివిజన్ నెం. 1. వాణిజ్య పరిశ్రమలశాఖ హైదరాబాదు వారిపేరిట చెల్లింపవలెను.

7. ఏ ఒక్క టెండరునుగాని లేక అన్ని టెండర్లనుగాని ఎలాటి కారణము చూపకయే నిరాకరించుటకు యీ దిగువ సంతకముచేసిన వారికి హక్కుగలదు.

సం॥ (సయ్యద్ అసన్ అలీ)
సూపరింటెండింగ్ ఇంజనీర్,
స్పెషల్ సివిల్ ఇంజనీరింగ్ సర్కిల్,
వాణిజ్య పరిశ్రమలశాఖ, హైద్రాబాద్ (ఆం-ప్ర)

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు
రామగుండం, ధర్మల్ స్కీమ్

టెండర్ నోటీసు

నెం: 6/1963-64.

దిగువ నుదహరించిన పనికి 11-1-1964 సా॥ 3-0 గం॥ వరకు కరీంనగర్ జిల్లా, రామగుండంలో దిగువ సంతకం చేసినవారిచే తన కార్యాలయమునకు అందునట్లు సీల్డుటెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	టెండర్ ఫారం ఖరీదు	ధరావతు మొత్తము	టెండర్ పత్రము ఖరీదు	టెండర్ ఫారం ఖరీదు	పనిపూర్తి చేయవలసిన కాలము
1.	రామగుండంలో ఎర్రక్టర్స్ హాస్టల్ నిర్మాణం.	రు. 1,55,000/-	లమ్ సం	రు. 10-20	రు. 4,000/-	4 నెలలు

1. పైన పేర్కొనబడిన టెండర్ షెడ్యూలు ఖరీదును సూపరింటెండింగ్ ఇంజనీర్, రామగుండం, ధర్మల్ స్కీమ్, రామగుండం పేర కాగ్రెస్డు డిమాండ్ డ్రాఫ్టు పంపి యెడల 27-12-1963 నుండి 8-1-1964 మధ్యన పనిరోజులలో పొందవచ్చును.
2. కోరబడిన డిపాజిట్ పైకమును సూపరింటెండింగ్ ఇంజనీర్, రామగుండం ధర్మల్ స్కీమ్ రామగుండం పేర కరీంనగర్ లోని ఏ షెడ్యూలు బ్యాంక్ బ్రాంచీలోనైన చెల్లింపు జరిగేటట్లుగా, స్టేట్ బ్యాంకాఫ్ హైదరాబాద్ లేక స్టేట్ బ్యాంకాఫ్ ఇండియాల ద్వారా కాగ్రెస్డు డిమాండ్ డ్రాఫ్టుద్వారా పైకం చెల్లించవలెను.
3. టెండరువెంట ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్ పంపవలెను.
4. టెండర్లు అదేరోజు సా॥ 4-0 దిగువవారిచేగాని లేక వారిప్రతినిధిచేగాని హాజరయిన టెండర్ దార్ల సమక్షంలో తె

నేటి రాత్రి
ఎర్రమంజిల్ సమర్పించు:

హరిశ్చంద్ర తారామతి

నిర్మాత, దర్శకత్వం:
ఆదర్శ్.
సంగీతం:
లక్ష్మీకాంత్ ప్యారెలాల్.
తా: కృష్ణరాజ్, కమల, బాబ్లు, పెంటేస్, శివాజి, వి. యం. వ్యాస్.

ప్రభాత్ అలంకార్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 3-15, 6-30, 9-30
మరియు మెజిస్టిక్ -జాల్నా
-రామకృష్ణా పిక్చర్స్ రిలీజ్.

8వ సంయుక్త వారం:
సాధనా వారి:

తోబుట్టువులు
(తెలుగు)

దర్శకత్వం: సి. వి. రంగనాథదాస్
సంగీతం: సి. మోహన్‌దాస్.
తా: సావిత్రి, జమున, శారద, కాంతారావు, జగ్గయ్య, చలం, ఎస్. వి. రంగారావు.

సాగర్ ప్యారడైజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
2-00, 6-00, 9-30 | 6-00, 9-30

38 వ..... వారం.....

రాహత్



—రమియా విడుదల.

నేటి రాత్రి
ఫిలిమ్‌షా సమర్పించు:

* అకేల *

నిర్మాత, దర్శకుడు:
జె. కే.
సంగీతం: ఎస్. దత్తా.
తా: బాల్‌రాజ్ సాహ్ని, సులోచన, లలితాపవార్, కమల్, సాధన చౌదరి, వానీఖన్నా, మురాద్, మారుతి.

నౌరంగ్ అజంతా
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 3-15, 6-30, 9-30
-అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

జాతి యావత్తు సంఘటితం కావాలి

రాష్ట్ర గవర్నరు శ్రీ పి. చంద్రారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెం 15

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ పి. చంద్రారెడ్డి ఎ.ఇ.ఆర్. హైదరాబాద్ కేంద్రంనుంచి ఈమధ్య చేసిన ప్రసంగములో జాతీయ సమైక్యతను ఆకాంక్షించారు. వారి ప్రసంగము పాఠం ఈ దిగువ ఇవ్వబడినది:

"1962 అక్టోబరులో మన దేశ ఉత్తర సరిహద్దులలో చైనా విదేశీయాక్రమణం జరిపిన దాడి దానిసామ్రాజ్య విస్తరణ కాంక్షను వెల్లడిస్తున్నదనే విషయం మీకు తెలిసిందే. 1947 వ సంవత్సరంలో మనం స్వాతంత్ర్యము పొందినప్పుడు భారత దేశానికి సంబంధించినంత వరకు సామ్రాజ్యవాదుల బెడదను గతించిన విషయంగా పరిగణించవచ్చునని మనుకున్నాం. చైనీయులు మనతో చాలా స్నేహంగా ఉంటున్నట్లు కనిపించారు. మన హితైషులయినట్లు మనకు ఎల్లప్పుడూ హామీలు యిస్తూ వచ్చారు. స్థల వర్ణనలకు సంబంధించిన కొన్ని పొరపాట్లవలన వారి దేశ సరిహద్దులు వారిమ్యాపులలో వివిధకాలాలలో విభిన్నంగా చూపబడినట్లు మనకు విశదపరిచారు. సంప్రదింపులు జరుగుచున్న సమయములోనే హఠాత్తుగా వారిసైన్యాలు మనపై దాడిజరిపాయి శాంతికాముకమయిన మన దేశం ఆయుధాలు చేపట్టవలసి వచ్చింది. అయితే ఈ ఆయుధధారణ దురాక్రమణ దురాక్రమణకు కాదు. స్వాతంత్ర్య పరిరక్షణ కోసమే. ఇతరుల భూభాగాలను కబళించడానికి కాదు. స్వదేశ రక్షణకే.

చైనా దురాక్రమణ మనకు ఒక సవాలుగా ఎదురయింది. ఎదురైనంటే ఇది మన శక్తి సామర్థ్యాలను పరీక్షకు పెట్టింది. స్వాతంత్ర్యానికి మనం యోగ్యులమనీ, జాతి పునర్నిర్మాణానికే కాక, దేశ స్వాతంత్ర్యానికి, సమైక్యతకు వాటిల్లే ఎట్టి ప్రమాదాన్నయినా సమర్థంగా ఎదుర్కోవడంలో కూడా ప్రజాస్వామిక జీవన విధానం యుక్తమయినదని ప్రపంచానికి నిరూపించుకోవడానికి ఇదిమనకొక అవకాశాన్ని కలిగించింది. మనప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారి పిలుపునందుకొని దేశంలోని 44 కోట్ల మంది ప్రజలు తమ విభేదాలను విస్మరించి దురాక్రమణ ప్రతిఘటనకు ఏకోన్ముఖంగా సన్నద్ధులయ్యారు. మాతృభూమి రక్షణకు మనఃపూర్వకమయిన సహకారాన్ని ఆయనకు అందజేశారు.

"ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి డా॥ నన్. సంజీవరెడ్డి అధ్యక్షతన 69 మంది సభ్యులతో రాష్ట్రస్థాయి ప్రజా రక్షణ సంఘం ఏర్పడింది. అన్ని జిల్లాలలోనూ రక్షణ సంఘాలు నెలకొల్పబడ్డాయి. రక్షణకృషిలో మనరాష్ట్ర ప్రముఖపాత్ర వహించింది. ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రక్షణనిధికి రూ. 4 1/2 కోట్లకు పైగా రొక్కం, 76 వేల గ్రాముల బంగారం వసూలైంది.

"జాతీయ రక్షణ బాండ్లు, జాతీయ డిపాజిటు సర్టిఫికెట్లకు రూ. 8 కోట్ల వరకు పెట్టుబడి లభించింది. బంగారం బాండ్లకు 2.2 లక్షల గ్రాముల మేరకు బంగారం పెట్టుబడిగా అందింది.

"జాతీయ పొదుపు పథకాలు లేక రక్షణ బాండ్లకు తమ మదుపు మొత్తాలను విశేషంగా అధికంగా పెట్టుబడి పెట్టవలసిందిగా భారతమాత పేరిట ఆంధ్రప్రదేశ్ ప్రజలకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మనరాష్ట్రంనుంచి 100 మంది డాక్టర్లు, 200 మంది ఇంజనీర్లు సైన్యంలో పనిచేయడానికి భారత ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది. కాగా ఇందుకు 197 మంది డాక్టర్లు, 116 మంది ఇంజనీర్లు ఇదివరకే తమ సంసిద్ధతను తెలియజేశారు. సైన్యములో పనిచేయడానికి ఇతోధికంగా కేంద్రం నిర్ణయించిన లక్ష్యాన్ని మించి కూడా సాధ్యమైనంత తొందరలో తమ సంసిద్ధతను వెల్లడించవలసిందిగా కేవలం ఇంజనీర్లను కోరుతున్నాను.

"భారత ప్రభుత్వం సూచనలను అనుసరించి అన్ని పార్టీలతోనూ స్వచ్ఛంద సేవాదళాలు, రక్షణ కార్మిక బ్యాంకులు ఏర్పాటు చేయబడ్డాయి. ఇంత వరకూ [illegible] వాలంటీర్ దళాలలో 18 లక్షల మంది పురుషులు, 2 లక్షల మంది స్త్రీలు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. రక్షణ కార్మిక బ్యాంకులలో 19 లక్షలమంది పురుషులు, సుమారు 4 లక్షలమంది స్త్రీలు నమోదయ్యారు. ఈ పథకాలలో తమ పేర్లను నమోదు చేసుకునేందుకై ఆంధ్రప్రదేశ్‌లోని స్త్రీ పురుషులందరూ అధికసంఖ్యలో ముందుకు వచ్చి నూతనోత్సాహాభినివేశాలతో వీటిని అమలు పరచవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పటికి అప్పుడే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమైన పట్టణ ప్రాంతాలలో 13 హోంగార్డు కంపెనీలను ఒక్కొక్క కంపెనీలో 110 మంది సభ్యులతో స్థాపించింది. ఈ హోంగార్డు దళాలలోని సభ్యులకు శిక్షణ యివ్వడం కూడా అప్పుడే పూర్తయ్యింది. ఈ సంవత్సరాంతానికి రాష్ట్రములో మొత్తం 50 కంపెనీలు 5,500 మంది హోంగార్డులలో పని చేస్తుండాలనే లక్ష్యము లో ప్రజల సహాయ సహకారాలతో మరొక 34 కంపెనీలను ఏర్పాటు చేయాలని ఉద్దేశించబడింది. ఇదికాక పౌర రక్షణ, సహాయక కార్యాలయాలలో అధికారులకు, సిబ్బందికి శిక్షణయివ్వడానికని హైదరాబాదులో పౌర రక్షణ శిక్షణ సంస్థ ఒకటి నెలకొల్పబడింది. నౌకా, విమాన, పదాతిదళాలకు సంబంధించిన వివిధ సర్వీసులలో చేరడానికి ఆంధ్రప్రదేశ్ నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలు ముందుకురావడం హర్షదాయకమే అయినా, సాంకేతిక విషయాలకు సంబంధించినవాటిలో చేరడానికి ప్రజలు అంతగా ముందుకు రాకపోవడం నిజముగా బాధాకరమే. అందుచేత సైన్యములో చేరవలసిందిగా సాంకేతిక పని వారలకు నేను హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. మనదేశ గౌరవాన్ని, సమైక్యతను కాపాడే భారత పుత్రులయిన జవానులకూ వారికుటుంబాలకు సహాయపడే అనేక పథకాలను అంటే వారి పిల్లలకు విద్యా రాయితీలను యివ్వడంద్వారా, వారి మీద ఆధారపడినవారికి ఉద్యోగసౌకర్యాన్ని కల్పించడం ద్వారా, యుద్ధము నుండి తిరిగివచ్చినవారికి ఉద్యోగాలలో ఖాళీలను ప్రత్యేకించడంద్వారా, ప్రభుత్వ భూములను పంపిణీ చేయడం ద్వారా, వారికి సహాయ పడే కార్యక్రమాలకు సంబంధించిన అనేక పథకాలను-రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలుసుకోవడం మీకెంతయినా హర్షదాయకము కాకతప్పదు.

"మనమాతృభూమికి యిదొక అగ్నిపరీక్ష" ఈలాంటి క్లిష్టపరిస్థితిలో జాతి యావత్తు సంఘటితం కావాలి. సంకుచిత భావాలు తొలిగి జాతీయ సమైక్యత, సఖ్యత పరిఢవిల్లాలి. తిరోగాముల్ని ఏరిపారేసి, చైనాదురాక్రమణను శక్తిమంతంగా పటిష్ఠమంతంగా ఎదుర్కోవడానికి వీలుగా దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరచేందుకు ప్రజలంతా కలిసికట్టుగా పనిచేయాలి. ఈ సమయంలో దేశశ్రేయస్సుతో పోల్చినప్పుడు ఏ ఒక్క వ్యక్తి త్యాగానికీ, బాధలకూ ఏ ప్రత్యేకతాలేదు. ఆంధ్రప్రదేశ్ జనులారా! మనదేశ రక్షణను యింకా పటిష్ఠవంతం చేసే ప్రయత్నంలో మీరంతా భాగస్వాములు కండి, మీమీ బాధ్యతలను పూర్తిచేయండి.

చైనా సైనికులతో సరిహద్దులవద్ద మనవీర సైనికులొక్కరే యుద్ధంచేయడంతో సరిపోదు. అందుకే యుద్ధం కేవలం సైన్యానికి సంబంధించినదే కాదు. మొత్తం ప్రజలందరికి వర్తిస్తుంది. ఈ యుద్ధానికి అందరి సామూహిక కృషి అవసరం.

"అందుచేత మనమంతా ఏ పని చేస్తున్నా- పొలాల్లో, ఫ్యాక్టరీల్లో, కార్యాలయాలలో యెక్కడ పని చేస్తున్నా- ప్రతిఒక్కరూ జీవికకు ఆధారభూతమైన అధికోత్పత్తి, వస్త్రోత్పత్తి, వివిధ యోగ వస్తువుల తయారీ మొదలయిన వివిధ రంగాలతో ఉత్పత్తి విధానాలను మెరుగుపరిచి ప్రజల నైతిక స్థాయిని పెంచడానికి వీలుగా వస్తువులు సముచిత ధరలకు అందజేసి, యుద్ధప్రభావాన్ని తొలగించే ప్రయత్నంలో ఉండాలి.

"అవసర వస్తువుల ధరలను అదుపులో వుంచే విషయంలో, కంట్రోల్ చేసే విషయంలో ప్రభుత్వానికి వర్తకులు సహాయపడాలి. ఆ విధంగా ఆంధ్రప్రదేశ్ సంతానమంతా- ప్రతి కొడుకూ, ప్రతికుమార్తె-రక్షణకృషికి తోడ్పడాలి. చైనా కొనసాగిస్తున్న పన్నుదురాక్రమణను ఎదుర్కొనేందుకు మన ప్రజల స్థిరసంకల్పం అవసరం. మొట్టమొదటిసారిగా దురాక్రమణ జరిగినప్పుడు వెల్లివిరిసిన ఉత్సాహం, మాతృదేశాభిమానం మళ్ళీ వెల్లివిరియాలి. ఇకపై ఏలాటి దురాక్రమణ చేయడానికి చైనాకు వీలుగాకుండా దేశాన్ని పటిష్ఠంగా, సమైక్యతతో ఉండేటట్టు మనమంతా ఇనుమడించిన ఉత్సాహాభినివేశాలతో కలిసికట్టుగా పనిచేయాలి- మారుమూలల్లో ఉన్నప్పటికీ మనలో ప్రతి ఒక్కరూ విశ్వాసంతో, ఆరాధనతో కూడిన అభినివేశంతో రక్షణ కృషిలో తమ బాధ్యతలను నిర్వర్తించాలి. మరింత గట్టిగా పనిచేయాలి. రక్షణ కృషికి సంబంధించిన ప్రణాళికలను, విధానాలను కొనసాగించే విషయంలో ప్రభుత్వానికి తోడ్పడి, తద్వారా ఆశయసిద్ధికి చేయూతనివ్వాలి. విజయం సిద్ధించేవరకూ జాతీయ రక్షణ కృషికి మనమంతా మన మద్దతును అందజేద్దాం. శాంతి సౌభాగ్యాలతో తులతూగే చక్కటి యుగంలోకి మన దేశాన్ని నడిపించడమే మన ధ్యేయంగా భావిద్దాం.

మరొక సంవత్సరంలో తాలూకాకొక భూమి తనఖా బ్యాంకు

హైదరాబాదు, డిసెంబరు 15

వచ్చే సంవత్సరాంతంలోపున ఏజన్సీ ప్రాంతాలుతప్ప రాష్ట్రమంతటిలోను తాలూకాకొక ప్రాథమిక భూమి తనఖా బ్యాంకును నెలకొల్పాలని ప్రభుత్వం అశిస్తున్నట్లు ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మొన్న శాసనసభలో తెలియజేశారు.

దేశంలోని భూమి తనఖా కేంద్ర బ్యాంకులన్నిటిలోకి ఆంధ్రప్రదేశ్ భూమి తనఖా కేంద్ర బ్యాంకు ప్రథమ స్థానం ఆక్రమించినదనీ మిగతా వాటికన్న ఇది ఎక్కువ డివెంచర్లను జారీ చేసినదని శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

కేంద్ర బ్యాంకు విడుదలచేసే డివెంచర్లకు ఇచ్చే గ్యారంటీ మొత్తాన్ని ఇంకా పెంచాలని ప్రభుత్వానికి సిఫారసుచేసే తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆర్థిక మంత్రి ఈ విషయాన్ని తెలియజేశారు. తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించినది.

మద్రాస్-ఢిల్లీలమధ్య క్రొత్త ట్రైను సర్వీస్

ఏప్రిల్ నుండి వారానికి రెండుసార్లు

న్యూఢిల్లీ, డిసెం 15

1964 ఏప్రిల్ మొదటి తేదీనుండి మద్రాస్-ఢిల్లీలమధ్య వారానికి రెండు సార్లు క్రొత్తగా రైలుబండి నడుపబడుతుంది.

కేంద్ర రైల్వేల మంత్రి హెచ్. సి. దాసప్ప నిన్న ఈ విషయాన్ని తెలిపారు. ఈ రైలులో మొదటి తరగతి మూడవ తరగతి మరియు స్లీపర్ కోచీలు ఉంటాయి.

.....

హైదరాబాదు జిల్లా ఒలెంపిక్ ఆటల పోటీలు

హైదరాబాదు, డిసెంబర్ 15

హైదరాబాదు జిల్లా, రెండవ ఒలెంపిక్ వార్షిక ఆటల పోటీలు విక్టరీ ప్లేగ్రౌండ్‌లో వచ్చే నెల 2 వ వారంలో జరుగనున్నవి. పోటీలలో పాల్గొనదలచినవారు ఇనవరి రెండవ తేదీలోగా "యల్. వెంకట్రామారెడ్డి, పార్క్స్ అండ్ ప్లేగ్రౌండ్స్ సెక్షన్ మున్సిపల్ కార్పొరేషన్ హైదరాబాదు" అడ్రసుకు ఎంట్రీలు పంపవలయును.

వేల్స్‌లో భారతీయ ఆర్థిక వేత్తల పర్యటన

లండన్, డిసెం 15

కామన్‌వెల్త్ వ్యవహారాల శాఖ ఆహ్వానంపై బ్రిటన్‌లో పర్యటించుతున్న భారతీయ ఆర్థికవేత్తలు ఈ నెల 9వ తేదీన వేల్స్, పొంటిప్రూల్‌లోని బ్రిటిష్ స్టీలాన్ స్పిన్నర్స్ సంస్థను చూచినారు.

భారతీయ ఆర్థిక వేత్తల పేర్లు: బొంబాయి, రిజర్వుబ్యాంకు ప్లానింగ్, ప్రత్యేక పరిశీలనల విభాగం డైరెక్టర్ డాక్టరు వి. వి. భట్, న్యూఢిల్లీ, ప్లానింగు కమిషన్ సీనియర్ ఆర్థిక సలహాదారు డాక్టరు డి. కె. ఘోష్, ఢిల్లీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇకనమిక్ గ్రోత్‌కు చెందిన డాక్టరు ధర్మనారాయణ్, న్యూఢిల్లీ భారత వాణిజ్య పరిశ్రమల సమాఖ్యకు చెందిన శ్రీ డి. హెచ్. పాయ్ వసందికర్.

ఆ సాయంకాలం జరిగిన విందులో ఆ ప్రాంతంలోని ప్రముఖ బ్యాంకర్లూ, పరిశ్రమ సంపాదకులను భారతీయ ఆర్థిక వేత్తలు కలుసుకున్నారు.

కిందటి వారం నుంచి వేల్స్‌లో ఉన్నారు భారతీయ ఆర్థిక వేత్తలు. పోర్టుటాల్బాట్‌లోని ఉక్కుకర్మాగారమును డిసెంబరు 6 న చూచినారు. ఆ కర్మాగారంలో వారానికి 60,000 టన్నుల ఉక్కు తయారౌతున్నది. 17 వేలమందిపనిచేస్తున్నకర్మాగారంఅది.

ఇట్లా చెప్పినారు డాక్టరు భట్: "చాలా ప్రయోజనకరమయిన పర్యటన ఇది. ఉక్కు ఉత్పత్తి గురించి చాలా తెలుసుకున్నాము."

వేల్స్‌లో ఉండగా ఆర్థికాభ్యున్నతి గురించి వాణిజ్య మండలి అధికారులతో మంతనాలు జరిపినారు భారతీయఆర్థిక వేత్తలు. గత 30 సంవత్సరాలలో ఆ ప్రాంతములో జరిగిన పారిశ్రామిక అభ్యున్నతిని కొంత తెలుసుకున్నారు. బొగ్గు, ఉక్కు యెక్కువగా తయారయ్యే ఆ ప్రాంతములోని యితరపరిశ్రమల అభివృద్ధి గురించి ప్రత్యేకము తెలుసుకున్నారు.—....

నాగపూర్ విశ్వవిద్యాయం

నాగపూర్, డిసెం 15

నాగపూర్ విశ్వవిద్యాలయ కోశాధికారి పి.పి.దేవ్ నాగపూర్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌గా ఎన్నికయినారు.

ఈ స్థానానికి మాజీ కేంద్రమంత్రి డా॥ పంజాబ్ రావు దేశ్‌ముఖ్ పోటీ చేసి ఓడిపోయారు.

హిమవన్నగాలలో మోటారు శకటాల సంరక్షణ

ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగు దళం కృషి

న్యూఢిల్లీ, డిసెం 15

ఉన్నత పర్వత ప్రాంతాలలో మోటారు శకటాల సంరక్షణ ఎంతో కష్టంతో కూడుకున్న పని. సున్నపు రీతి కంటే తక్కువ తాపక్రమ గల అతి శీతల ప్రాంతాలలో మనుష్యులేకాదు, యంత్రాలు కూడా సరిగా పనిచేయలేవు. భారత సైనిక దళంలో మోటారు శకటాల మరమ్మతు, సంరక్షణ విషయాలుచూసే ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీర్ల దళం ఆఫీసర్లు, సిబ్బంది, ఆహారహమూ పనిచేస్తూ యీ శకటాలు బైశాయింపు సమ్మె చేయకుండా సజావుగా నడిచేటట్లు శ్రద్ధ వహిస్తారు.

ఎత్తయినా ప్రాంతాలలో మోటారు శకటాలు అనేక కారణాల వల్ల ఆగిపోతూ వుంటాయి. కందెన తైలం గడ్డకట్టుకుపోవచ్చు. బ్యాటరీ పనిచేయకపోవచ్చు. చమురు, యితర యింధనాలు ఇంజనుకు సరిగా అందకపోవచ్చు. నీరు మంచుగా రూపాంతరం చెంది వుండవచ్చు. వీరిలో ఏ లోపం వల్లనయినా, మోటారు శకటాలు కదలవు.

అయితే, యిట్టిలోపాలు రాకుండా సైనిక దళం జాగ్రత్త వహిస్తూ వుంటుంది. ఎప్పటికప్పుడు మోటారు వాహనాలకు మరమ్మతులుచేస్తూ వుంటుంది. అంతేకాదు, మోటారు డ్రైవర్లు ప్రయాణానికి ఉపక్రమించే ముందూ, ప్రయాణం పూర్తి చేసి వచ్చిన తరువాత మోటారు శకటాన్ని శుభ్రంగా తుడిచి, అన్నిభాగాలూ సరిగా పనిచేస్తున్నాయో లేదో పరీక్షించి చూస్తారు. ప్రయాణం మధ్యలో మోటారు శకటాలు ఏవో భాగం దెబ్బతిని ఆగిపోయినప్పుడు వాటికి అక్కడే చిల్లర మరమ్మతులు చేయడానికి సంచార కార్ఖానాలు వున్నాయి. క్లిష్టమైన మరమ్మతులు నిర్వహించడానికి తగు సాధన సామగ్రియూ, హంగులూగల కార్ఖానాలను రాష్ట్రాల కేంద్రాలలో ఏర్పాటు చేశారు.

ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగు దళం నిర్వహించవలసిన విధులు వివిధాలు. మోటారు శకటాలలో అరిగిపోయినవి విడిపరికరం స్థానంలో కొత్త పరికరాన్ని అమర్చడం దగ్గర నుంచి గోతిలోపడిన బండిని బయటకు లాగడంవరకూ ఎన్నో రకాలుగా యీ దళం సహాయాన్నందించవలసి వుంటుంది. ఈ సహాయం క్షణాల్లో అందాలి కాబట్టి, యీ దళం సిబ్బంది పొద్దు శ్రమకులోను కావలసి వస్తుంది. అయినా, దీక్షతో తమ విధులను నిర్వహిస్తూ ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగు దళం సభ్యులు దేశ రక్షణ పటిమను పెంపొందించడానికి దీటైన శక్తి సోడ్పడుతున్నారు.

ఆఫ్రికాదేశాల్లో చౌఎన్ లై నెలల పర్యటన

కైరో, డిసెం 15

ప్రస్తుతం ఐక్యఅరబ్ రిపబ్లికులో పర్యటిస్తున్న చైనా ప్రధాని చౌఎన్ లై ఆఫ్రికా దేశాలలో రెండు నెలలపాటు పర్యటిస్తారని ఈజిప్టు వార్తా పత్రిక నేడు పేర్కొన్నది.

కైరో పర్యటన ముగిసిన వెంటనే ఆయన అల్జీరియా, రాబత్, మాలి, ఘనా, గినియా, సోమాలియా పర్యటిస్తారని తెలుస్తున్నది. ఫిబ్రవరిలో చౌఎన్ లై పాకిస్తాన్ పర్యటిస్తారని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

—....

కాంబోడియా కార్యాలయం:

బ్రిటన్‌లో మూసివేత

కాంబోడియా, డిసెం 15

లండన్‌లోని కాంబోడియా రాయబార కార్యాలయాన్ని మూసివేసినట్టూ, అక్కడఉన్న కాంబోడియా సిబ్బందిని స్వదేశానికి రావలసిందిగా ఆదేశించినట్టు ప్రిన్స్‌నరోదమ్ సిహనౌక్ ప్రకటించారు.

అయితే బ్రిటన్‌తో రాయబార సంబంధాలు తెగద్రెంపులు చేసుకోలేదని రాష్ట్రాధినేత అన్నారు.

కాంబోడియా తటస్థ విధానాన్ని బలపర్చేవిధంగా అంతర్జాతీయ సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందన్న కాంబోడియా విజ్ఞప్తిపట్ల బ్రిటన్ ప్రతికూల వైఖరి అవలంబించినందుకు ఈ నిర్ణయం గైకొనబడింది.

వారాల పర్యటనకై ఇక్కడికివచ్చి ది. లోకసభ స్పీకరు సర్దారు హుకుమ్ సింగ్ డిప్యూటీ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ ఈ ప్రతినిధివర్గానికి స్వాగతం చెప్పారు.

4వ సంయుక్త వారం
నసీర్ హుసేన్స్ సంగీతమయ చిత్రం:

ఫిర్ వొహిదిల్ లాయాహూ
(ఈ స్టుమన్ కలర్)

తా: జాయ్‌ముఖర్జీ, ఆషాపారిఖ్.
రచన, నిర్మాణం, దర్శకత్వం
నసీర్ హుసేన్.
సంగీతం: ఒ. పి. నయ్యర్. పాటలు: మజ్రూ.
రాయల్ నటరాజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30
—శ్రీ సిటీ కార్పొరేషన్ రిలీజ్.

నేటి రాత్రి
ఫిలిమ్‌షా సమర్పించు:

హాలిడే ఇన్ బాంబే

తా: శశికపూర్, విజయచౌదరి, రాజేంద్రనాథ్, సుమల్.
దర్శకత్వం: సంగీతం
పి.ఎల్. సంతోష్. ఎస్. దత్తా.
అశోక్ మనోహర్
హైదరాబాద్. సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30
-మ్యూజికల్ ఫిలిమ్స్ రిలీజ్.

14 వ సంయుక్త వారం
విఠల్ ప్రొడక్షన్స్:

గురువును మించిన శిష్యుడు

నిర్మాత దర్శకుడు:
బి. విఠలాచార్య.
సెలెక్టు రీగల్
లోలారు హైదరాబాద్
2-30, 6-00, 9-30 6-00, 9-30
ప్రభాత్-నిజామాబాద్
20-12-63 నుండి
విజయలక్ష్మి- ఆదిలాబాద్
—పూర్ణా విడుదల.

మార్నింగ్ షో
16, 17, 18, 19 తేదీలు
ఉ॥ 11-30 కు
ప్రత్యేక ఆటలు:

శాంత

తా॥ యస్. టి. రామారావు, కృష్ణకుమారి, గుమ్మడి, రేలంగి.
కమల్
హైదరాబాద్

నేతిని ప్రబోధించే చిత్రం,
రాజ్యంపిక్చర్స్
అందజేసిన సిరిపురపు జగన్నాథ్ సమర్పణ

నర్తనశాల

తప్పకచూడండి!

సమయుగ

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-15, 9-30

నేటి రాత్రి నేటి రాత్రి
సింధూర్ పిక్చర్స్ వారి:

చిత్తూర్ రాణి పద్మిని

తా: శివాజీగణేశన్, వైజయంతిమాల, రాగిణి, హెలెన్, నంబియార్, బాలయ్య.
దర్శకత్వం: చిత్రపు నారాయణమూర్తి.
రచన: శ్రీశ్రీ సంగీతం: చంద్రం, సూర్యం కళ: శేఖర్
కమల్-హైదరాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-00.
—వాణి ఫిలిమ్స్ విడుదల.

జహీరాబాద్ చేనేత సహకార సంఘం వార్షికసభ

జహీరాబాద్, డిసెం 15

జహీరాబాదు చేనేత సహకార సంఘ 13వ వార్షిక మహాసభ ఈ నెల 13నపంచాయితీసమితి ఆవరణలో శ్రీ కొప్పేరి నారాయణ అధ్యక్షతలో జరిగినది. కేంద్రసంఘ మార్కెటింగ్ ఆఫీసర్, శ్రీ ఆర్.ఎన్. మహేంద్రకర్, పురపాలక అధ్యక్షులు శ్రీ పద్మతుక్కప్ప మరియు కో-ఆపరేటివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ షర్ఫుద్దీన్ ఈ సమావేశానికి హాజరైనారు.

1962-63 వార్షికనివేదిక మరియు లెక్కలు ఆమోదింపబడినవి. నూతన కార్యవర్గానికి శ్రీ గుజ్జల నారాయణ, అధ్యక్షులు, శ్రీ గంజిగంటయ్య ఉపాధ్యక్షులు, గంజి రాములు గారు కార్యదర్శి, నామాలు కోశాధ్యక్షులు మరియు 7 గురు సభ్యులు ఎన్నికైనారు. తర్వాత అధ్యక్ష కార్యదర్శుల యొక్క ఊరేగింపు జరిగింది, మార్కండేయ దేవాలయంవద్ద కొత్తగా ఎన్నికైన కార్యవర్గానికి స్వాగత మివ్వబడినది.

....—

ఇండియా కీన్యా దౌత్య సంబంధాలు

నైరోబి, డిశం 15

హైకమీషన్ స్థాయిలో భారత దేశంతో కీన్యా దౌత్య సంబంధాల ఏర్పరచుకొనడానికి నిర్ణయించింది. ఈ దేశం సోవియటు యూనియన్ చైనాలతో రాయబారి స్థాయి సంబంధాల ఏర్పరచుకొనగలదు.

అఫ్గాన్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, డిసెం 15

అఫ్‌గాన్ జాతీయ శాసనసభ అధ్యక్షులు డాక్టర్ అబ్దుల్ జహీర్ నాయకత్వంలో ఐదుగురు సభ్యుల పార్లమెంటరీ ప్రతినిధివర్గం భారతదేశం మూడు

Edited Printed andPublishedby N. NarothamReddy M.A. forthe Golkonda PublicationsLtd atGolkonda Printing Press, Hyderabad AP.